వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 17 డిసెంబర్ 2023

# పేదల ఆరోగ్య సంజీవిని ఆరోగ్యశ్రీ

## – ఆరోగ్య పరిమితి రూ.25లక్షలకు పెంచడం చారిత్రాత్మకం

### – ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటి రూరల్, డిసెంబరు 16, ప్రభాతవార్త**

పేదల ఆరోగ్య సంజీవిని డావైఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ పథకమని వైఎస్ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ వైద్యాన్ని అందించడంతో పాటు ప్రైవేటు ఆసుపత్రు ల్లోనూ అధునాతన వైద్య సేవలు పొందేలా ఆరోగ్యశ్రీని వైసీపీ ప్రభుత్వం బలోపేతం చేస్తోందన్నారు. రూ.5 లక్షల పరిమితి ఉన్న ఆరోగ్యశ్రీ కార్డు పరిమితిని సీఎం జగన్ ఏకంగా రూ.25లక్షలకు పెంచడం చారిత్రాత్మకమని తెలిపారు. వార్షిక ఆదాయం రూ.5లక్షలు ఉన్న ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆరోగ్య పరిధిలోకి చేర్చడంతో రాష్ట్రంలో 90శాతం కుటుంబాలు ఆరోగ్యశ్రీతో లబ్ధి పొందుతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.42 కోట్ల కొత్త కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ నెల 18న సీఎం జగన్ చేతుల మీదుగా మెగా ఆరోగ్యశ్రీ అవేర్‌నెస్ ప్రోగ్రాంను ప్రారంభిస్తున్నారని ఆరోగ్యశ్రీ కార్డుతో పాటు ఆరోగ్య బ్రోచర్లను కూడా పంపిణీ చేసి ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించడం జరుగుతుందన్నారు.

# జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌కు ప్రతిష్టాత్మక డీజీపీ డిస్క్ కమెండేషన్ అవార్డు

**కడప క్రైం, డిసెంబరు 16, ప్రభాతవార్త**




ప్రతిష్టాత్మక డీజీపీ డిస్క్ కమెండేషన్ అవార్డుకు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఎంపికయ్యారు. శనివారం రాష్ట్ర డీజీపీ కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. కన్విక్షన్ బెస్ట్ పోలీసింగ్, దిశ శాంతి భద్రతల విభాగంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఐపీఎస్ అధికారులకు కమెండేషన్ అవార్డు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో మంగళగిరి పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన అవార్డుల ప్రదాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అవార్డును అందుకున్నారు.

# చీమల పుట్టలో పాములు కాపురానికి యత్నం

- భూ కబ్జాదారులకు సహకరిస్తున్న అధికారులు
- సర్వత్రా విమర్శలు
- కబ్జాల కోరుకు అధికారులే అండ
- కబ్జాకోరులు చివరకు చీమల పుట్టలను వదలడం లేదు



**ఒబులవారిపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త**

కబ్జాదారులకు కాపలాదారులుగా అధికారులే అండగా నిలవడం ఆశ్చర్యం కలిగిస్తోందని పలువురు విమర్శిస్తున్నారు. మండలంలో ఇప్పటికే పలుచోట్ల అత్యంత విలువైన ప్రభుత్వ పేదల భూములను కబ్జాదారులు కన్నేసి తమ కబంద హస్తాల్లో దాచిపెట్టుకోవడం విశేషం. మండలంలో విలువైన భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిని కాపాడి సమాచారం ఇచ్చి కబ్జా చేసేందుకు సహకరిస్తున్నారంటే ఇంతకంటే దారుణం మరొకటి ఉండదని చర్చించుకుంటున్నారు. మొన్న ముక్కవారిపల్లె హైవే రోడ్డు పక్కన చెరువు పొరంబోకు స్థలం కబ్జాకు యత్నించడం, నిన్న చిన్నఓరంపాడు ప్రధాన రహదారి హైవే పక్కనున్న భూమి కబ్జాకు యత్నం అదే పంచాయతీలో ఓ పేద రైతుకు చెందిన భూమి కబ్జా, నేడు చిన్నపాటి ప్రభుత్వ ఉద్యోగులకు ఎప్పుడో కేటాయించిన ఇళ్ల స్థలాల ప్లాట్లు ఉండడంతో వాటిని కూడా వదలకుండా కబ్జా చేసేందుకు యత్నించడం మండల నాయకులకు వెన్నతో పెట్టిన విద్యలా ఉంది. వాటిని చదును చేసి ఆక్రమించుకునేందుకు దళిత ప్రజా ప్రతినిదులను, ఎంపీటీసీలను ఈ నాయకులు ఇంటి పనులు చేసే విధంగా వాడుకొని ప్లాట్లు చదును చేయించడం, కబ్జాలు చేయించడం మరీ దారుణం. ఇదే ఘటన ఒబులవారిపల్లె మండలంలో పలుచోట్ల పేదలకు సైతం భయభ్రాంతులకు గురి చేసి భూ కబ్జాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఉపాధ్యాయుల ప్లాట్ల ఇళ్ల స్థలాలకు ఎసరుపెట్టి ఉపాధ్యాయుల పేరుతో చదును చేస్తూ రాజకీయ నాయకుల అండతో మండల నాయకులు భూములు కాజేస్తున్న వైనం చూస్తుంటే ప్లాట్లు ఉన్న పేదలు ప్రభుత్వ ఉద్యోగులు వీరి దెబ్బకు భయపడుతూ గడగడలాడుతూ వారిని రక్షించుకోలేక పడుతున్న అవస్థలను అధికారులు చూస్తూనే ప్రేక్షకపాత్ర వహించి పట్టించుకోకపోవడం శోచనీయం. దీన్ని బట్టి చూస్తేఅధికారులే ఆ నాయకులకు ఇంటి మనుషులుగా పని చేస్తున్నారన్న అనుమానాలు లేకపోలేదు. చట్టాలు తుంగలో తొక్కి బోగస్ రికార్డులకు పట్టాలకు వత్తాసు పలుకుతూ ప్రజాసేవను మరిచి కబ్జాలకు ప్రోత్స హిస్తు న్నారనే విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధి కారులు చొరవ చూపి బోగస్ ఇంటి స్థలాలపై లోతైన విచారణ చేపట్టి అర్హులైన నిరుపేదలకు ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, పలువురు మేధావులు అధికారులను కోరుతున్నారు.

## పక్కా గృహాలు

# అర్హులకు అందుతున్నాయా?

## అనర్హులకు అందుతున్నాయా?

**రాయచోటి,డిసెంబర్16, ప్రభాత వార్త**



రాష్ట్రంలో పక్కా గృహాలు అర్హులకు అందుతున్నాయా అనర్హులకు ఉన్నాయా నాయకులు అధికారులు పునరాలోచిస్తే ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఈ ప్రభుత్వం చాలా వరకు లనర్హులైన కార్యకర్తలకు మంజూరు చేస్తుండడంతో అర్హులైన వారికి పక్కా గృహాల ఆవస్యకత ఏర్పడుతుంది. రాబోయే ఎన్నికల్లో ఎన్ని వేల కోట్లు ప్రజా ధనాన్ని వినియోగించి అయినా ప్రజాకర్షణ పథకాలను అమలు చేసి అధికారంలో కొనసాగాలనే లక్ష్యంతో అధికార పక్షం ఉంది. అంత కంటే భారీ సంక్షేమ పథకాలను ప్రవేశ ప్రకటించి అధికారాన్ని చేజిక్కించుకోవాలనే లక్ష్యంతో ప్రతిపక్షాలు ఉన్నాయి. రాయచోటి నియోజకవర్గంలోని లక్కిరెడ్డిపల్లె, రామాపురం, సంబేపల్లె మండలాల్లో జరనన్న ఇల్లు అధిక శాతం అనర్హులకు మంజూరైనట్లు ఆరోపణలు ఉన్నాయి. చాలా చోట్ల ముందున్న గృహానికి బిల్లులు తీసుకున్నట్లు కూడా తెలుస్తుంది గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారులు గ్రామాల్లో మంజూరైన గృహాలను సందర్శించి ఖచ్చితంగా కనిఖీ చేస్తే బోగస్ పక్కా గృహాలు బయటపడతాయి.అయితే అధికారులు మామూళ్లు తీసుకొని బిల్లులు చెల్లించినట్లు తెలిసింది. వైసిపి తెలుగుదేశం పార్టీలు చేసే వాగ్దానాల వల్ల పన్ను చెల్లింపు దారులు తీవ్ర నష్టానికి గురవుతున్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలపై చేసే లక్షలాది కోట్ల అప్పుల వల్ల ఈ తరం ప్రజల మీదనే కాక రాబోయే తరాల మీద కూడా తీవ్ర భారం పడుతుంది. హేతుబద్ధత లేకుండా అమలు చేస్తున్న ఉచిత ఇళ్ల స్థలాల పథకం కూడా ఇటువంటివే గృహ పథకాలను స్వాతంత్ర్యం సిద్ధించి నిటి నుండి ప్రభుత్వల అమలు చేస్తూనే ఉన్నాయి. అయితే ఈ పథకాల అమలు వాస్తవ పరిస్థితుల ఆధారంగా లేనందువల్ల అనేక గృహాలు నావాసయోగ్యం కానందువల్ల శిధిలావస్థకు చేరుకుంటున్నాయి. ఈ సథకాలు ప్రతిపాధించడానికి ముందు ప్రభుత్వాలు కొన్ని అంశాలను గుర్తించాలి. అవి ప్రస్తుత రాష్ట్ర జనాభా ఎంత ఎన్ని కుటుంబాలు ఉన్నాయి. అందులో సొంత ఇల్లు కలిగి ఉన్న కుటుంబాలు ఎన్ని వారు సంచార వృత్తి వారా లేక వనయవసాయ కూలీలా, చిరు ఉద్యోగులా, తదితర అంశాలపై అధ్యయంన చేయాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేవలం సెంటు భూమిలో ఇల్లు కట్టుకోవాల్సిందిగా లక్షలాది మందికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని ప్రకటించి కొంత మందికి ఇచ్చింది. అధికారంలోనిక రావాలనుకుంటున్నవారు కూడా పోటీగా మరిన్ని గృహాలు నివాస స్థలాలు ఇస్తామని ప్రకటించి ఇస్తూ పోతే ఒక దశలో అవి జనాభాను మించిపోయో ప్రమాధం ఉంది. గ్రామాల్లోని కాకుండా చిన్న పట్టణాలు శివర్లలో నివశించే పేదలు దిగువ మద్యతరగతి కుటుంబాలు రెండు మూడు పాడి పశువుల్ని పెరటి కోళ్లను పెంచుకుంటూ ఆదాయం పొందుతారు. ప్రభుత్వం నిర్మించి ఇస్తున్న ఇరుకైన ఇల్లు అపార్టు మెంట్లలో ఈ జీవాలను పెంచడం సాధ్యం కాదు వీటి పెంపకానికి ప్రజలు దూరం కాక తప్పదు పట్టణాలు మహానగరాలకు దూరంగా నిర్మించి ఇస్తున్న ఇల్లు, ఇళ్ల స్థలాల లబ్దిదారులు వారి పని ప్రదేశాలకు చాలా దూరంలో ఉండటం వల్ల వారి ఆదాయం సమయాలను దినవారి ప్రయాణాల మీదే ఇచ్చించాల్సి ఉంటుంది. సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికంగా సామాజికంగా ఉన్నత స్థాయికి చేరిన కొందరు లబ్దిదారులు ఆ గృహాలు తమ హోదాకు స్తోమతకు సరికాని కారణంగా వాటిని నిరుపయోగంగా ఉంచి శిథిలావస్థకు చేరుస్తున్నారు. అంతేకానీ ఒక సామిజీక బాధ్యతగా వాటిని పేదలకు పంపిణీ చేయడానికి ప్రభుత్వానికి స్వాధీనం చేయడం లేదు. ఇప్పటికే గృహాల కేటాయింపు, ఇళ్ల స్థలాలు పంపిణీ పై అవినీతి ఆశ్వత పక్షపాతం వంటి ఆరోపణలు వినిపిస్తున్నాయి. చాలా చోట్ల పారదర్శకత లోపిస్తుంది. ఇప్పటికైనా ప్రజాకర్షణ పథకాలను ప్రకటించే ముందు లబ్దిదారుల అవసరాలు ప్రభుత్వంపై ఆర్థిక భారం తత్కారణంగా పెరగనున్న పన్నుల గురించి ఆలోచించాలి. ప్రజలు కూడా ఈ విషయాలపై అవగాహన పెంచుకోవాలి. హేతు బద్ధంగా అర్హులైన లబ్దిదారులకు మాత్రమే గృహ పథకాలను అమలు చేయాలి.

## ప్రజా సంక్షేమమే

# ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయం

## ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి



**బద్వేలు , డిసెంబరు 16 ప్రభాతవార్త :**

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయమని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డిలు అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే సీఎం ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర రామిరెడ్డి ఆధ్వర్యంలో గాండ్లవీధి సచివాలయం, అశోక్ నగర్ సచివాలయం పరిధిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి మాట్లడుతూ ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం ప్రతి హామీని నెరవేర్చారని, అలాగే బద్వేలుమున్సిపాలిటీ అభివృద్దికి రూ.130 కోట్లు నిధులు వెచ్చించిన విషయం తెలిసిందేనని, ప్రతి కుటుంబానికి నేడు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, రాబోయే ఎన్నికలలో వైసీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనం దరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యకులు కేవి.సుబ్బారావు, యోగివేమన యూనివర్సిటి ఈసీ మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు, జేసీఎస్ కన్వీనర్ యద్దారెడ్డి, నగర కార్పోరేషన్ చైర్ పర్సన్ రమణమ్మ, బంగారు శీనయ్య, కౌన్సిలర్ పూనిపర్తి ఉమ, గానుగపెంట సమత, వార్డు ఇన్‌చార్జి అనిల్‌కుమార్‌రాజు, రమేష్‌బాబు, బోయిల కుంట్ల ఖాజావల్లి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, వాకమళ్ల నారా యణరెడ్డి, సింగసాని శివయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్లు సాయిక్రిష్ణ, గోపాల స్వామి, రాగిమాను ప్రతాప్‌కుమార్, కేశవరెడ్డి, పుత్తా శ్రీరాములు, సింగసాని శివయ్య, బచ్చుసురేష్‌బాబు, శ్రీధర్, వందవాశి రమణ, హాజరత్, పద్మనాభం , శింగసాని రాజేష్, మౌలాలి, మస్తాన్, రంతుల్లా, చెంచయ్య, నాగేశ్వరరావు, ప్రవీణ్, శివాలయం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ రఘురామిరెడ్డి,

# వాలంటీర్ల వ్యవస్థ సాహసోపేతమైన నిర్ణయం

## ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

### జగన్ ముందస్తు జన్మదిన వేడుకల్లో ఉత్తమ వాలంటీర్లకు బహుమతులు

**రాజంపేట అర్బన్, డిసెంబరు 16 ప్రభాతవార్త**



రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేయడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. శనివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకల్లో భాగంగా నందలూరు మండలంలో ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లతో పాటు అందరికి మేడా కన్‌స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు మేడా విజయభాస్కర్‌రెడ్డి బ్యాగు, నూతన దుస్తులను 175 మంది వాలంటీర్లకు పంపిణీ చేశారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ఏర్పడిన వాలంటీర్‌లు కరోనా సమయంలో ఉత్తమ సేవలందించారన్నారు. నేడు ఈ వ్యవస్థ ద్వారా గంటల్లో మారుమూల గ్రామాల్లో సమాచారం తెలుసుకునే అవకాశం ఏర్పడిందన్నారు. సంక్షేమ ఫలాలు అందుతున్న విషయంతో పాటు ఇబ్బందులు ఎదురైనా క్షణాల్లో వాలంటీర్ల వ్యవస్థ ద్వారా పరి ష్కారా నికి చర్యలు తీసుకునే అవకాశం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి గండికోట ఉషాసుబ్బారెడ్డి, బిసి కార్పొరేషన్ రా ష్ట్ర డైరెక్టర్ లక్ష్మీనరసయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు అనుదీప్, కోఆప్షన్ సభ్యులు కరిముల్లా, జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, మండల బూత్ కమిటీల కన్వీనర్ పాలగిరి మల్లికార్జునరెడ్డి, పాటూరు సర్పంచ్ మోహన్‌రెడ్డి, నాగిరెడ్డిపల్లె సర్పంచ్ జంబు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల పోరాటానికి మేడా విజయశేఖర్ రెడ్డి

**రాయచోటి,డిసెంబర్16, ప్రభాత వార్త :**




రాయచోటి పట్టణంలోని అంబేద్కర్ చిత్రపటం వద్ద ఏపీ భూ హక్కుల చట్టం 27-23 కు వ్యతిరేకంగా భారత న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిరసనకు శనివారం రాజంపేట టిడిపి నాయకుడు మేడా విజయశేఖర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మేడా విజయశేఖర్ రెడ్డి విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో భూములు మొత్తం తమ ఆధీనంలో ఉండే విధంగా తీసుకొచ్చిన భూ హక్కుల చట్టం 27-23 ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పేదల కడుపు కొట్టే విధంగా అరాచకం పాలన సాగుతుందన్నారు. ఈ చట్టం వల్ల కోర్టులో సివిల్ కేసు దాఖలు చేసే అవకాశం ఉండదన్నారు. రెవెన్యూ అధికారుల చేతుల్లోకి చట్టం పోతుందని ప్రజలకు ఆయన తెలిపారు. రాష్ట్రంలో శాసన వ్యవస్థతో పాటు అన్ని అధికార వ్యవస్థలను ధ్వంసం చేశారని ఆరోపించారు. దేశంలో న్యాయ వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం ఉందని, న్యాయ వ్యవస్థలో భూ తగదా కేసులు చెల్లించకుండా చేసే కుట్రలో భాగమేఈ చట్టం అని ఆయన పేర్కొన్నారు. రాబోయో సార్వత్రిక ఎన్ని కల్లో జగన్‌మోహన్ రెడ్డికి ప్రజలే బుద్ది చెబుతారని హెచ్చరించారు.

# చేనేతలకు ధీమా...యల్లటూరు హామీ





**రాజంపేట,డిసెంబర్ 16,ప్రభాతవార్త:**

ఎంతో వృద్ధి చెందుతున్న చేనేత కార్మికుల చేతుల కష్టం నానాటికి ఆదుకునేవారు లేక అడుగంటి పోతుంది.దీన్ని ఆదుకునేందుకు ఏ పార్టీలు ముందుకు రావడం లేదని ప్రతి ఒక్కరూ చేనేత కార్మికులకు ఆశ్రయాన్ని మరచి అవసరాలకు వాడుకోవడమే తప్ప వీరికి నిర్దిష్టమైన హామీలు ఇచ్చి అభివృద్ధి కోసం పాటుపడిన దాఖలాలు లేవని రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు యల్లటూరి శ్రీనివాసరాజు ఆరోపించారు. శనివారం ఆయన తన పార్టీ కార్యకర్తలతో కలిసి మాధవరం చేనేత కార్మికుల జీవిత ఆవేదనలను విని యల్లటూరు ఆశ్చర్యపోయారు.ఒకప్పటి చేనేతలు పదిమందికి ఆశ్రయం ఇచ్చేవారని నేడు ఆదుకునే వారు లేక చేనేతల పరిస్థితి అదో గతిపాలై ఆకలి కేకలతో ఆవేదన చెందడం ఆశ్చర్యకరంగా ఉందని యల్లటూరి అన్నారు.వచ్చే ఎన్నికలలో జనసేన, తెలుగుదేశం సమ్మెళన పార్టీ అధికారంలోకి వస్తే చేనేతలను ఆదుకునేం దుకు మొదటి స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. యల్లవేళలా చేనేత కార్మికులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ మీ వెన్నంటే ఉంటానని నిర్దిష్టమైన హామి ఇచ్చి వారిలో ధీమాను నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్తు పొదుపు ఉత్సవాల ర్యాలీ



**రాజంపేట అర్బన్, డిసెంబరు 16 ప్రభాతవార్త**

వినియోగదారులు విద్యుత్తు పొదుపు పాటించి రాష్ట్రంలో ఇందన పొదుపుకు సహకరించాలని రాజంపేట ట్రాన్స్‌కో ఇఇ ఎన్.రాజశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం విద్యుత్తు పొదుపు వారోత్సవాల సందర్భంగా డివిజన్ కార్యాలయం నుండి పాతబస్టాండు వరకు అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన ర్యాలీలో పాల్గొన్నారు. బ్యానర్ల ద్వారా వినియోగదారులకు విస్తృత ప్రచారం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు నాణ్యత కలిగిన విద్యుత్తు పరికరాలను వినియోగించాలని కోరారు. ర్యాలీలో డిఇఇ సురేంద్రనాథ్, భాస్కర్, మురళీరెడ్డి, ఎఇలు ఉమాపతి, చంద్రశేఖర్, బాలక్రిష్ణ, కిషోర్‌రాజు, యోగానంద, కిరణ్, బాలసుబ్రమణ్యం, ఉదయ్ కుమార్, చంద్రశేఖర్, జయచం ద్ర, ఎఎఇ శివకుమారి పాల్గొన్నారు.

**పేదలకు న్యాయం చేయాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి**

2లో

**బాదుడు రెడ్డిగా మారిన జగన్ రెడ్డి - తులసిరెడ్డి**

4లో

## సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడీల ధర్నా

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా సీఐటీయూ ఏఐటీయూసీ అనుబంధ రంగాలు అయిన అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని అంగన్వాడి వర్కర్ల వేతనాలు పెంచమని అడుగుతుంటే అంగన్వాడి సెంటర్ల తాళాలు సచివాలయ సిబ్బందితో పగలగొట్టి వారితో నడుపుదామనుకోవడం దుర్మార్గం అని, ప్రభుత్వానికి పోయే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఎన్నికల ముందు తెలంగాణ ప్రభుత్వం కన్నా ఎక్కువ వేతనాలు అంగన్వాడీలకు ఇస్తామని పర్మినెంట్ చేస్తామని చెప్పి అధికారంలో వచ్చిన తర్వాత దానిపై ఇంతవరకు పట్టించుకోక పోవడం బాధా కరమన్నారు. సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం రూ.26వేలు వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్(గ్రాడ్యుటి) కల్పించాలని (సెంటర్) బాడుగలు విపరీతంగా పెరిగిపోయాయయని దానికి అనుగుణంగా సెంటర్ బాడుగు రూ.5వేలు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సంక్షేమపథకాలు అమలు చేయాలని ఐసీడీఎస్‌కు కేంద్రం, రాష్ట్ర బడ్జెట్ పెంచాలని 2023, 24 సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదరికము, పౌష్టికాహారలోపము, ఆకలి సమస్యలను తీర్చే విధంగా లేదని ఆహారము ఆరోగ్యము, విద్యకొరకు ఐసీడీఎస్‌కి ప్రవేశపెట్టిన బడ్జెట్ 20554కోట్లు మాత్రమే కేటాయించారని ఇది ఏ మాత్రం సరిపోదని కేంద్ర, రాష్ట్ర విధానాల వలన అంగన్వాడీలు లబ్దిదారులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి విద్య, వైద్యం ఖర్చులు పెరిగాయని, రకరకాల యాపులు తెచ్చి ట్రైనింగ్ ఇవ్వకుండానే అంగన్వాడీలపై పనిభారం మోపుతున్నారని కనీసం అంగన్వాడి వర్కర్ చనిపోతే మట్టి ఖర్చులు కూడ ఇవ్వడం లేదని, పైసమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కార్మికుల సమస్యలు పట్టించుకోని ఏ ప్రభుత్వాలు కూడ బ్రతికి బట్టకట్టవని హెచ్చరించారు. అంగన్వాడి యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మిం, అధ్యక్షులు రాణి, సువార్తమ్మ, నాగలక్ష్మిం, గీత, రాజి, రామ సుబ్బమ్మ, రాజు పాళెం సెక్టర్లు ఇందిరా, లక్ష్మీదేవి, పద్మ, నిర్మళ పాల్గొన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి అంగన్వాడీలకు మద్దతు తెలిపి మన ప్రభుత్వం వస్తాదని మీ సమస్యలు పరిష్కరిస్తామని, మా ప్రభుత్వం ఉన్నప్పుడు టీచర్‌కు రూ.6వేలు, ఆయాకు రూ.3వేలు వరకు పెంచి 7000 వేతనాలు కానీ ఈ ప్రభుత్వం అంగన్వాడికి సంక్షేమ పథకాలు ఇబ్బందులకు గురి చేస్తుందని, రేషన్‌కార్డు కూడ లేదు, ఆరోగ్యశ్రీ కార్డులేదు అన్ని తొలగించేసి కార్మికులను ఇబ్బందులు గురిచేస్తుంది అన్నారు. అంగన్వాడి క్లాబ్ డ్రైవర్లు ర్యాలీగా వచ్చి మద్ధతు తెలిపారు.

## బాలికల సంఖ్యను పెంచాలి

బద్వేల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త

సమాజంలో బాలిక పుట్టుకలు తగ్గిపోతుందని వారి సంఖ్యను పెంచాలని డిప్యూటి డీఎంహెచ్ఓ డాక్టర్ వి.మల్లేష్, ఎన్జీహోం నందు బద్వేలులో డివిజన్ స్థాయిలో సబ్ డిస్ట్రిక్ట్ మల్టీసభ్యులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలో ఆడ, మగ అని లింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్ చెప్పకూడదని, అలా చేసిన వారిరి పిసిపి అండ్ యాక్ట్ ప్రకారం జరిమాన, జైలుశిక్ష వేయడం జరుగుతుందని తెలిపారు. ఆడపిల్ల లను రక్షిద్దాం.. సమాజంలో ఆడపిల్ల రక్షిద్దాం డివిజనల్ స్కానింగ్ సెం టర్స్‌పై కమిటి సభ్యులు నిఘా ఉంచాలని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ రామ కృష్ణ రెడ్డి, రేడియోలోజిస్ట్ డాక్టర్ రామలక్షుమ్మ, గైనకాలజిస్ట్ బద్వేల్ డాక్టర్ జె.వినయ్ కుమార్, డాక్టర్ శరత్‌చంద్ర, బి.వెంగయ్య, హెల్త్‌ఎడ్యుకేటర్ వి.శివ రామిరెడ్డి, హెల్త్‌సూపర్‌వైజర్ ఎస్.మునయ్య, మధు, సుధాకర్, ఎన్‌జీఓస్ పాల్గొన్నారు.

## పిఎస్‌వైఎఫ్ రాష్ట్ర, జిల్లా కమిటీలు ఎన్నిక

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త



పట్టణంలోని నాగార్జున ఐటీఐ కాలేజి నందు పిఎస్‌వైఎఫ్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. పిఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కత్తి ఓబులేసును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ ఈనాడు రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలను, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులపై నిర్లక్ష్య ధోరణిని విడిచి కేంద్ర ఉద్యో గాలకు సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వడంలో జాప్యం చేస్తుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడ సచివాలయాలతో సరి పెట్టి ఇంతవరకు ఎటువంటి డీఎస్సీ గాని ఇతర నోటిఫికేషన్ ఇచ్చిన ధాఖలాలు లేవని, ఇలాగా చదువుకున్న విద్యార్థులు నిరుద్యోగులుగా ప్రతి సంవత్సరం మారుతున్నా ప్రభుత్వాలు ఉపాధి చూపించడంలో పూర్తిస్థాయిలో విఫలం అయ్యాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాడు నేడు పేరుతో ఎన్నో పాఠశాలలను అభివృద్ధి చేసి ఈనాడు మెర్జింగ్ పేరుతో వాటిని మూసివేయడం దారుణం అన్నారు. విద్యార్థి యువజన సమైక్యగా పూర్తిస్థాయిలో వ్యతిరేకిస్తున్నామని, తెలియ జేశారు. ఈ సభా కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా కార్యదర్శిగా బయన్నను, జిల్లా అధ్యక్షునిగా శ్రీనివాసులును ఎన్నుకున్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా చిన్న, రమేష్, మౌలాలి, పవన్, చంటి, పుల్లయ్య, కళ్యాన్, ప్రతాప్, రాయుడు, చంద్ర, శరత్, రాజశేఖర్ 15మందితో నూతన కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిధిగా రాయలసీమ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు ములపాకు ప్రతాప్‌రెడ్డి, స్థానిక ప్రజాసంఘ నాయకుడు గడ్డం నరసింహులు పాల్గొన్నారు.

## అనుమతి లేని చిహ్నాన్ని తొలగించకుంటే ఉద్యమం తీవ్రతరం

ఖాజీపేట, డిసెంబర్16, ప్రభాతవార్త:

అనుమతులు లేని చిహ్నాన్ని తొలగించకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బారాయుడు అన్నారు. ఖాజీపేట బస్టాండ్ సర్కిల్‌లో అనుమతుల్లేకుండా ఏర్పాటు చేసిన మతపరమైన చిహ్నాన్ని తొలగించి తీరాల్సిందే అని శనివారం ఖాజీపేట ఎంపిడిఓ సుమిత్రమ్మ, ఖాజీపేట ఎమ్మార్వోకి వినతిపత్రం ఇచ్చి తదనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ అనధికారంగా ఒక మతపరమైన చిహ్నాన్ని బస్టాండ్ సర్కిల్‌లో ఏర్పాటు చేసి అన్నదమ్ముల్లా కలసి ఉన్న ప్రజలమధ్య మతసంఘాలు ప్రవేశించి వారి మనుగడ కోసం ఎన్నడూ లేని విధంగా ఖాజీపేట బస్టాండ్ సర్కిల్‌లో ఒక మత చిహ్నాన్ని పూర్తిగా తొలగించాల్సిందే అని లేకుంటే సోమవారం నాడు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. జిల్లా బీజేపీ ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్న చిహ్నాన్ని తొలగించాల్సిందే అని ప్రజలందరినీ సమభావంతో చూడాల్సిన స్థానిక ఎమ్మార్వో ఒక మతం వారికి వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసం అని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో ఖాజీపేట రెడ్డిసంఘం అధ్యక్షుడు మంచాల రాజశేఖర్ రెడ్డి, ఖాజీపేట బీజేపీ సీనియర్ నాయకులు మద్దూరి హరిభాస్కర్ రెడ్డి బీజేపీ మండల అధ్యక్షురాలు లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సంబేపల్లె హైస్కూల్లో సెల్ఫీ విత్ టాపర్స్

సంబేపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త

సమ్మెటివ్ అసెస్‌మెంట్-1 (నిర్మాణాత్మక మూల్యాంకనం) పరీక్షలలో టాపర్లుగా నిలిచిన విద్యార్తులతో సెల్ఫీలు తీసుకొని సామాజిక మాధ్యమాల్లో ప్రచురించే కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర పాఠశాల విద్య, గౌరవ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్ వారి ఆదేశాల మేరకు శనివారం ఉదయం సెల్ఫీ విత్ టాపర్స్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహా రెడ్డి తెలిపారు. సెల్ఫీ విత్ టాపర్స్ కార్యక్రమం ద్వారా బాగా చదివి మంచి మార్కులు సాధించాలనే పోటీతత్వం, పట్టుదల విద్యార్థుల్లో పెంపొందుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నియంత పాలనకు చమరగీతం..పుట్టా

చాపాడు, డిసెంబర్ 16, ప్రభాతవార్త



నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయని మైదుకూరు టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్‌యాదవ్ తెలిపారు. న్యాయమైన డిమాండ్ల సాధనలో బాగంగా 4రోజుల నుండి అంగన్వాడీల సమ్మెకు శనివారం తన సంఘీభావాన్ని తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకో జగన్ ప్రభుత్వ హయాం లో హక్కుల కోసం పోరాడే ప్రజలపై అక్రమ కేసులు పెట్టడం, బెదిరించడం పరిపాటిగా మారిందన్నారు. అంగన్వాడీ కేంద్రాల బీగాలను పగలగొట్టడం దుర్మా ర్గపు చర్య అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉద్యోగులకు ముఖ గుర్తింపు ఆధారిత హాజరు మన రాష్ట్రంలో మాత్రమే ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈయన వెంట మండల టీడీపీ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి, మొగిలి రామాంజనేయులు, నాగులపల్లి ప్రభాకర్‌రెడ్డి, నారపురెడ్డి, సుదర్శన్, హరిబాబు, హర్శవర్శన్ రెడ్డి, అక్బర్ అదేవిధంగా అంగన్వాడీలకు మద్దతుగా ఏఐటీయూసీ నాయకులు శ్రీరాములు, చెన్నమ్మలు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో మౌనిక రెడ్డి

ప్రొద్దుటూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 6వ వార్డులో శనివారం నిర్వహిం చినబాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రొద్దు టూరు టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సతీమణి మౌనికారెడ్డి, సోదరి హరిత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకా లను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. కార్య క్రమంలో రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్, సగిలి సుబ్బారెడ్డి, సగిలి రామ కృష్ణరెడ్డి, సగిలి నాగేశ్వరరెడ్డి, తమ్మిశెట్టి శ్రీనివాసులు, గౌతమబోయిన గోపినాథ్, తమ్మిశెట్టి సురేంద్ర, గుర్రప్ప, కట్టాం వీరప్రసాద్, అమృతనగర్ ప్రసాద్, ఆవుల దస్తగిరయ్య, పెన్నానగర్ మసీద్, గుర్రం దావీదు, షేక్ కమాల్‌బాష, కిట్టు, శ్రీరాములు, హోటల్ మధు, ద్వారకా నగర్ వెంకట సుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు న్యాయం జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

ప్రొద్దుటూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు మున్సిపల్ పరిధిలోని 38వ వార్డులో నిర్వహించిన బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో శనివారం మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన ముందస్తు మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి ఆయన ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీకి ఓట్లువేసి చంద్రబాబునాయుడును మళ్లీ ముఖ్యమంత్రి చేస్తే రాష్ట్రం లో పేదలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో టీడీపీ యువనాయకులు నంద్యాల కొండారెడ్డి, స్థానిక నాయకులు, మాజీ కౌన్సిలర్ శ్రీరామమూర్తి, పాణ్యం సుబ్బరాయుడు, ఇట్టే సునీల్‌కుమార్, ఇట్టే సుజాత, గంజికుంట ఆంజినేయులు, ఇట్టే రామకృష్ణ, గంజికుంట నాగదాసు, ఉదయగిరి పాల్గొన్నారు.

## ఎస్ఐ హైమావతిపై దాడి హేయమైన చర్య : బీజేపీ

ప్రొద్దుటూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలోని ఒకటవ పట్టణ ఎస్సై హైమావతిపై దాడి హేయమైన చర్య అని, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేపీ నాయకులు తెలిపారు. శనివారం స్థానిక బీజేపీ కార్యాలయం ఆవరణంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు పోలీసుశాఖలో పనిచేసే వారికే రక్షణ లేకపోతే మామూలు ప్రజల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. ఎస్ఐపై దాడి చేసిన దుండగులపైన ఇంతవరకు కేసు నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు. తక్షణమే ఈ సంఘటనపై విచారణ జరిపించి దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్‌చేశారు. సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్రరావు, రాష్ట్ర మహిళ కార్యవర్గ సభ్యురాలు శివ కళ్యాణి, కోకన్వీనర్ గౌరిశంకర్, ప్రొద్దుటూరు బీజేపీ ఇంచార్జ్ సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పరమేశ్వరరావు, చలపతిరావు, రమణయ్య, చిన్న నరసింహ ప్రకాష్ పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరి

ముద్దనూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి



స్థానిక ముద్దనూరు పట్టణం నందు పులివెందుల రోడ్డులో తాళం వేసిన ఇంట్లో శుక్రవారం చోరీ జరిగింది. వివరాల్లోకి వెలితే విశ్వరూప ఆచారి కూతురు లక్ష్మి డెలివరి ఉండడంతో ఇంటికి తాళం వేసి ప్రొద్దుటూరు అక్షయ ఆసుపత్రికి తీసు కెళ్లడంతో, డెలివరి అయిపోయిన తరువాత అతని కుమారుడు కిషోర్ ప్రొద్దుటూరు నుండి ముద్దనూరుకి ఇంటికి వచ్చి చూడగా మెయిన్‌గేటు ఇంటి లోపల గేటు తాళం పగులగొట్టి ఉండటంతో ఇంటి లోపల బీరువాను బట్టలు చెల్లా చెదురుగా పడి ఉండటం, బీరువాలోని ఎనిమిదితులాల బంగారు వస్తువులు దొంగలించడం జరిగిందని ముద్దనూరు సీఐ నరేష్‌బాబుకు తెలియజేయడంతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని కడప నుండి క్లూస్ టీం ద్వారా వేలిముద్రలు సేకరించి బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## ఇంటింటా క్రిస్మస్ సంబరాలు

– ఆరోగ్య మాత డైరెక్టర్ ఎండీ ప్రసాదరావు

కడప వైద్యవిభాగం, డిసెంబరు 16, ప్రభాతవార్త

బాల ఏసు దీవెనలు ప్రతి కుటుంబానికి అందించి క్రీస్తు ప్రభువు జనాన్ని గూర్చిన సందేశాన్ని ప్రాముఖ్యతను వివరించడమే క్రిస్మస్ పండగ ముఖ్య ఉద్దేశమని ఆరోగ్యమాత పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ ఎండీ ప్రసాదరావు తెలిపారు. ఇంటింటా ముందస్తు క్రిస్మస్ వేడుకలు, క్రిస్మస్ క్యారల్స్‌లో భాగంగా 5వ రోజు కడప నగరంలోని 16వ డివిజన్ ఇందిరా నగర్, సాయిబాబానగర్, మామిళ్లపల్లి, మౌంట్‌పోర్ట్, రిమ్స్ తదితర ప్రాంతాల్లోని ప్రసాద్ కుటుంబంలో క్రిస్మస్ కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగా క్రిస్మస్ సంబరాలు జరుపుకొని క్రీస్తు జయంతి ముందస్తు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ డైరెక్టర్ విల్సన్, మదర్ జనరల్ సుపీరియల్ సెల్వీ రాయప్పన్, శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు, మడగలం ప్రసాద్, చర్చీ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## నేడు బియ్యం పంపిణీ

దువ్వూరు, డిసెంబరు 16, ప్రభాతవార్త

మండల పరిధిలో రేషన్‌కార్డు ఉండి నిత్యావసర వస్తువులు తీసుకోని వారు ఈనెల 17వ తేదీన వారి పరిధిలోని సచివాలయం వద్ద రేషన్ వాహనం అందుబాటులో ఉంటుందని అక్కడికి వెళ్లి రేషన్ సరుకులు లబ్ధిదారులు తెచ్చు కోవాలని తహసీల్దారు రమాకుమారి తెలిపారు. జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు ప్రతి నెలా 17వ తేదీ ఈ ఏర్పాటు చేశారని ఎండీయూ వాహనం ద్వారా అందజేస్తారన్నారు. రేషన్ తెచ్చుకోని వారు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని తహసీల్దారు తెలిపారు. మండలంలోని 15 గ్రామ సచివాలయాల వద్ద ఈ అవకాశం ఉంటుందన్నారు.

## మండల స్థాయి సైన్సు ప్రాజెక్ట్ ప్రదర్శన

మైదుకూరు డిశంబరు 16, ప్రభాత వార్త



మైదుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు శనివారం మండల విద్యాశాఖాధికారి2 శర్మ ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్సు ప్రాజెక్ట్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని మూడు బాగాలుగా విభజించారు. అందులో వ్యక్తిగత విభాగం నుండి మైదుకూరు జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నుండి పి.నజీన (9వ తరగతి) సిజనల్ వ్యాదులు ఆరోగ్యం జాగ్రత్త అను ప్రదర్శన, గ్రూప్ విభాగం నుండి జిల్లా పరిషత బాలుర పాఠశాల నుండి 9వ తరగతి అబ్బాయి ఎస్.రోహన్ కుమార్, డి.వి.వి.కుమార్ మెక్కలకు నీరు ఎప్పుడు అవసరము అను ప్రదర్శనను, ఉపాధ్యాయ విభాగం నుండి లెక్కలవారి పల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి యం.అరుణకుమార్ తామరపూల మొక్కలను మిద్దె తోటపై ఎలా నాటాలి అను ప్రదర్శనను తయారు చెసి చూపించారు.

## 19న మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహణ

రామాపురం, డిసెంబరు 16, ప్రభాతవార్త

మండలంలోని నీలకంఠరావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తెలుగు) నందు మండల స్థాయిలో సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు వై.సుజాతమ్మ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నీలకంఠరావుపేటలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు వారి పాఠశాల స్థాయిలో ప్రథమంగా నిలిచిన ఎగ్జిబిట్స్‌తో పాల్గొనాలన్నారు. మండల స్థాయికి ఎంపిక అయిన వాటిని జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుం దన్నారు. ఈ మండల స్థాయి సైన్స్ నిర్వహణకు అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో జయచంద్ర పాల్గొన్నారు.

## భగవద్గీత పఠనం చేయించడం గొప్ప లక్షణం

జమ్మలమడుగు, డిసెంబరు 16, ప్రభాతవార్త

విద్యార్థి దశ నుంచే పిల్లలకు భగవద్గీత పఠన చేయించడం గొప్ప లక్షణమని శివ ధర్మానంద మాతా జీ అన్నారు. శనివారం స్థానిక రాఘ వేంద్ర హైస్కూలు నందు భగవద్గీత పఠనంలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాతాజీ మాట్లాడుతూ భగవద్గీతలోని 4వ అధ్యాయం జ్ఞాన కర్మ సన్యాస యోగలో జరిగినవి పఠన చేయడం వలన కర్మ ఫలాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రముఖ విద్యావేత్త ప్రొద్దుటూరు రవీంద్ర హైస్కూలు పల్లేటి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు మంచి చెడులను సంస్కారాన్ని నేర్పడంలో భాగంగా ఈ పోటీలు ఉప యోగపడ్డాయన్నారు. కార్యక్రమంలో బాలాజీ హైస్కూలు రవీంద్రారెడ్డి, వివేకా నంద జూనియర్ కాలేజీ, డీవీ సుబ్బారెడ్డి, చల్లపల్లి స్కూలు రమేష్‌రెడ్డి, స్టేట్ స్కూలు చంద్రహాసరెడ్డి, గీతాంజలి స్కూలు శేషారెడ్డి, భారతి విద్యా మందిరం రమణయ్య గెలుపొందిన విద్యార్థులక బహుమతులు ప్రదానం చేశారు.

## కల్వటాల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం

జమ్మలమడుగు, డిసెంబరు 16, ప్రభాతవార్త

పెద్దముడియం మండలం దిగువ కల్వటాల గ్రామంలో శని వారం గడప గడపకు మన ప్రభు త్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ సమస్య లను తెలుసుకుంటూ వెంటనే అధి కారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే మూలె సుధీర్‌రెడ్డి ఆదేశించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శివకృష్ణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శివారెడ్డి, భరత్‌రెడ్డి, సింగం సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వ రరెడ్డి, అక్కంరెడ్డి శేఖర్‌రెడ్డి, సర్పంచ్ కృష్ణయ్య, తలారి మహేష్, లక్ష్మీరెడ్డి, భీమ గుండం పుల్లయ్య, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ప్రజలు, డీకేటీ పట్టాలు పొందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బోగస్ పట్టాలను రద్దు చేయాలి

ఓబులవారిపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త

ఓబులవారిపల్లె మండలం కడప-చెన్నై ప్రధాన రహదారి చిన్నఓరంపాడు రెవెన్యూ పొలం సర్వే నంబరు 1908లో ఉన్న 2 ఎకరాల భూమిలో దాదాపు 61 బోగస్ డీ ఫారాలు సృష్టించి 2001లో మంజూరు చేసినట్లు రెవెన్యూ అధికారులు రికార్డులు తారుమారు చేసి యమ దర్జాగా ఇంటి స్థలాల లేఅవుట్లు వేసి ఆక్రమించడం చూస్తుంటే రిజిష్టరు భూములు తమ సొంతమైనట్లు ఆక్రమిస్తున్నారని సీపీఐ నాయకురాలు చింతలపూడి నాగమ్మ తహసీల్దారు పఉల్లారెడ్డితో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోగస్ ఇంటి స్థలాలు రద్దు చేసి వాటిపై లోతైన విచారణ చేపట్టి ప్రభుత్వ భూములను అధికారులు కాపాడి ప్రజలకు న్యాయం చేయాలని ఆమె కోరారు. అంబేద్కర్ భవనానికి, కమిటీ హాలుకు ఇదే స్థలంలో 20 సెంట్లు స్థలాన్ని కేటాయించి అంబేద్కర్ భవనానికి రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. అప్పనంగా దొంగ డీఫారాలు సృష్టించి ప్రభుత్వ భూములు కాజేస్తే ధర్నాలు చేస్తామని ఆలాంటి సంఘటనలను ఉపేక్షించమని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు, సీపీఎం నాయకులు జయ రామయ్య, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉత్సాహ భరితంగా టెన్నీకాయిట్ ఎంపికలు

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 16, ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి పురుషుల, మహిళల టెన్నీకాయిట్ ఎంపిక కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగాయి. నగరంలోని నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ప్రాంగణంలో ఈ ఎం పిక కార్యక్రమాలు, ఉమ్మడి టెన్నీ కాయిట్ అసోసియేషన్ కార్య నిర్వాహక కార్యదర్శి మంజు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ డా.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు వ్యవహరించాలని కోరారు. ఉమ్మడి కడప జిల్లా నుంచి వెళ్తున్న పురుష మహిళా జట్టు రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ చూపాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో నిహార్ కంప్యూటర్స్ అధినేత ఇంతి యాజ్ కబడ్డీ అసోసియేషన్ నాయకుడు భూమిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో ఆకట్టుకున్న క్రిస్మస్ శాంటా

కడప వైద్యవిభాగం, డిసెంబరు 16, ప్రభాతవార్త

గ్లోబల్ క్రిస్టియన్ ఎంపవర్‌మెంట్ సీఎల్‌ఎఫ్ వారి ఆధ్వర్యంలో కడప సీఎస్ఐ చర్చి ప్రాంగణంలో క్రిస్మస్ శాంటాను నిర్వహించారు. ఇందులో కొరియా బృందం తెలుగులో పాటలు అద్భుతంగా పాడారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే రవిరెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ ఛైర్మన్ పులి సునీల్ కుమార్, బిషప్ ఐజాక్ వరప్రసాద్, 10వేల మంది భక్తులు పాల్గొన్నారు. అంతర్జాతీయ ప్రసంగికులు పాల్ ఓక్సూ పార్క్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి పాపాలను తొలగించడానికి ఏసుక్రీస్తు జన్మించాడని వాక్కు సందేశం అందించారు. కార్యక్రమంలో ఆరు పాస్టర్ల అసోసియేషన్ పెద్దలు పాస్టర్ మహేష్, పుల్లూరు శ్రీనివాసులు, షద్రక్ రాజు, మల్లెం విజయభాస్కర్, బి.జాన్, దానియేలు, డేవిడ్ రాజ్, శామ్యూల్ బాబు, విజయ్ కిశోర్, ప్రేమనందం, క్రైస్తవ ప్రముఖులు, నాయకులు, వేదిక పైకి ఆహ్వానించబడి ప్రజల క్షేమం కొరకు అధికారుల కొరకు ప్రార్థనలు చేసి క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరిపై ఏసుక్రీస్తు ఆశీస్సులు మెండుగా ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు.

## 21న మహా పాదయాత్రకు అజయ్‌రెడ్డి సంఘీభావం

రాయచోటి రూరల్, డిసెంబరు 16, ప్రభాతవార్త

అన్నమయ్య, కడప ఉమ్మడి జిల్లా జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తలపెట్టిన 21వ తిరుమల మహా పాదయాత్రలో గోవింద మాలదారులకు సుండుపల్లె మండలం తరుపున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్‌రెడ్డి, ఏపీ రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ అజంతా రాణి పాదయాత్రలో పాల్గొని అమర్‌నాథ్‌రెడ్డి సంఘీభావం తెలుపుతూ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లి మండల నాయకులు రవిప్రకాష్‌రెడ్డి, శివారెడ్డి, రెడ్డయ్యరాజు, మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు మధు, చంద్రానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి

– కాంగ్రెస్ పార్టీ డిమాండ్

కడప వైద్యవిభాగం, డిసెంబరు 16, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె శనివారానికి 5వ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా కడప అర్బన్, గ్రామీణ ప్రాజెక్టు కార్యాలయాలు ఎదుట నిరసన తెలుపుతున్న వారికి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణుప్రీతం రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య జనాన్ని కూడా సీఎం మోసం చేశారని విమర్శించారు. వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం, పింఛను, గ్రాడ్యుటీ తదితర సమస్యలు సీఎం పాదయాత్రలో ఇచ్చిన హామీలను తక్షణమే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, ఆర్టీఐ రాష్ట్ర ఛైర్మన్ కోటపాటి లక్ష్మయ్య, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పఠాన్ మహ్మద్ అలీఖాన్, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోపూరి శ్రీనివాసులు, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఖాదర్‌ఖాన్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మధురెడ్డి, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## పేద ఎస్సీలకు పట్టాలు అందించడం ఓ వరం

– ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ వినోద్‌కుమార్

కడప కార్పొరేషన్, డిసెంబరు 16, ప్రభాతవార్త

ఏపీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందించిన భూమి కొనుగోలు చేసి పేద ఎస్సీ ప్రజలకు పట్టాలు అందించడం ఓ బృహత్తర కార్యక్రమమని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ వినోద్‌కుమార్ అన్నారు. ఎస్సీలు, ఎప్పుడూ, ఎన్నడూ మరువరని భూమి కొనుగోలు పథకం వల్ల వారి తర తరాలు సీఎంకు రుణపడి ఉంటారన్నారు. ఇలాంటి పథకాలు మరిన్ని అమలు జరగా లంటే సీఎం జగన్ మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్ఆర్ జిల్లా కడప కార్పొరేషన్ 14వ డివిజన్ కార్పొరేటర్ కె.బాబు పేర్కొన్నారు. జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎస్సీలకు భూమి కొనుగోలు పథకం ద్వారా లబ్ధిదారులకు భూ పంపిణీ పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి ఈడీ వెంకట సుబ్బయ్య, ఎస్ఎస్సీ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్‌కుమార్‌ను శాలువాలు కప్పి పూలబొకేతో సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు లక్ష్మీనారాయణ, జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ఐదవ రోజు సమ్మె

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 16ప్రభాతవార్త:

స్థానిక పోరుమామిళ్ళలోని అంబేద్కర్ విగ్రహం ముందు శనివారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భైరవ ప్రసాద్ అధ్యక్షతన ఎపి అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ అంగన్వాడీ వర్కర్ల ఐదవ రోజు సమ్మె జరిగింది. బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ టీడీపీ అభ్యర్థి బొజ్జ రోషన్నలు మినీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ మినీ అంగనా ్వడీల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం దుర్మార్గంగా పరిపాలిస్తుందని, వైసిపి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో పట్టగతులు ఉండవన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. భైరవ ప్రసాద్ మాట్లాడుతూ ఐదవరోజు అంగన్వాడీల సమ్మెకు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జా రోశన్నలు సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్‌స మినీ అంగనా ్వడీల సమ్మెకు మద్దతు తెలపడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఐదవ రోజు సమ్మెలో భాగంగా నోటికి నల్ల రిబ్బన్లు కొట్టుకొని నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పోరుమామిళ్ళ ప్రెసిడెంట్ యనమల సుధాకర్, సీత వెంకటసుబ్బయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, రామసుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ పిసిసి నెంబర్ అన్వర్‌బాషా, అంగన్వాడీ వర్కర్లు, సిఐటియు నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు రితీష్ పాదయాత్ర

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 16ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ మండలంలో రితీష్ రెడ్డి పాదయాత్ర చిన్నాయపల్లి క్యాంప్ స్థలం, అగ్రహారం, సిద్దవరం, మనగానపల్లి, చల్లగిరిగెళ్ల దేవాలయం, చల్లగిరిగెల్ల గ్రామం, కృష్ణంపల్లి, ఎగువపల్లి, వెంకటరాపురం నిర్వహించారు. ఈ సందర్భంగా రితీష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం సర ్పంచ్ వ్యవస్థలను నిరీ ్వర్యం చేయడం జరిగింది. పంచాయతీ ఖాతాలలో ఉన్న డబ్బుని దారి మళ్లించడం వల్ల గ్రామాలలో మౌలిక వసతులు, అభివృద్ధి కుంటుపడిందన్నారు.

## నేటి నుండి బస్సుల రాకపోకలు మార్పు

పులివెందుల, డిసెంబర్ 16, ప్రభాతవార్త

పులివెందులలో అభివృద్ధి పనులు జరుగుతున్న దృష్ట్యా ఈనెల 17న ఆదివారం నుండి బస్సుల రాకపోకల మార్గం మార్పు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. పులివెందులలోని కొత్త బస్టాండు నుండి పాత బస్టాండుకు ముదిగుబ్బ రింగ్‌రోడ్డు, రంగనాయకుల గుడి, ధర్మవరం రింగ్‌రోడ్డు మీదుగా వెళ్తాయన్నారు. పాత బస్టాండు నుండి కొత్త బస్టాండుకు వెళ్లేటప్పుడు శ్రీరామహాల్, పార్నపల్లె బస్టాండు ద్వారా వెళ్తాయన్నారు. ఈ విషయాన్ని ప్రయాణికులు గమనించాలని వారు కోరారు. సమావేశంలో ఆర్టీసీ డిపో మేనేజరు రామక్రిష్ణ, ట్రాఫిక్ సీఐ సురేష్‌రెడ్డి, ఎస్సై హాజీవల్లిలు పాల్గొన్నారు.

## ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను నట్టేట ముంచిన వైఎస్ జగన్

నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి

పులివెందుల, డిసెంబర్ 16, ప్రభాతవార్త

గత ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ అంటూ చెప్పి అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన చేస్తూ ప్రజలను నట్టేట ముంచారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. పులివెందుల మున్సిపల్ కేంద్రంలోని పార్నపల్లె రోడ్డులో శనివారం బీటెక్ రవి తన అనుచరు లతో కలిసి బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ఆత్మీయంగా పలకరించారు. తెదేపా అధికారంలోకి వస్తే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీగా ఆరు పథకాలను ప్రవేశపెడుతోందన్నారు. తెదేపా ప్రభుత్వం వస్తే ముందు ఏ విధంగా ఉందో వ్యాపారస్థులు ఇష్ట ప్రకారం పూర్వ స్థితినే చేస్తామని హామీఇచ్చారు. సీఎం జగన్ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా పరిపాలన చేస్తూ ప్రజలను మోసం చేశారన్నారు. టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ రాబోయే ఎన్నికల్లో తెదేపాకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీటెక్ రవి సోదరుడు జోగిరెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకట రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొరియర్ ప్రసాద్‌రెడ్డి, మండలాల కన్వీనర్లు శివ మోహన్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, బాలమునిరెడ్డి, మార్కెట్‌కమిటి మాజీ ఛైర్మన్లు మధుసూధన్‌రెడ్డి, రాఘవరెడ్డి, తెదేపా నాయకులు సిద్ధారెడ్డి, జిల్లా పార్లమెంట్ కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మైనార్టి నాయకులు మహబూబ్ బాషా, ప్రకాష్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ఏమిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ విభాగం కార్యదర్శిగా భారతి నియామకం

వేంపల్లె, డిసెంబర్ 16, ప్రభాతవార్త

వైకాపా రాష్ట్ర అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బీసీ విభాగం కమిటి రాష్ట్ర కార్యదర్శిగా వేంపల్లెకు చెందిన ఎంపీటీసీ భారతి నియమితులయ్యారు. రెండు దశాబ్దాలుగా వైఎస్ఆర్ కుటుంబానికి ఈమె విధేయురాలిగా ఉంటూ, కుటుంబ శిష్యురాలిగా పేరున్న భారతి పట్ల ప్రజాప్రతినిధులతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్, వైఎస్ విజయమ్మ, వైఎస్ భారతిరెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తనపై నమ్మకంతో బీసీ విభాగం కమిటిలో స్థానం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. అందుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు అన్నిరంగాల్లో, వివిధ విభాగాల్లో అధిక ప్రాధా న్యత కల్పిస్తూ అండగా నిలవడం సీఎం జగన్‌కు సాధ్యమైందన్నారు. రానున్న కాలంలో మరింత కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానని, ప్రచారకార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు శ్రమిస్తానన్నారు. బీసీలంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదని, బ్యాక్ బోన్ క్యాస్ట్ అని నిరూపించిన ఘనత సీఎం జగన్‌దే అని భారతి అన్నారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ గ్రామసభ

**కలికిరి, డిసెంబరు 16, ప్రభాతవార్త:**

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ సచివాలయంలో శనివారం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అధ్యక్షతన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ గ్రామ సభ జరిగింది. ఈ సభలో సామాజిక తనిఖీ డీఆర్‌పీ తలారీ బొమ్మప్ప పంచాయతీలో రూ.27లక్షలతో జరిగిన 102 పనులను గత ఐదు రోజులుగా పనుల వద్దకు వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు. పనులకు సంబంధించి వివరాలు గ్రామ సభలో ప్రజల సమక్షంలో చదివి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి గాయత్రి, ఏపీవో సుజాత, అబ్జర్వర్ పీలేరు ఎంఈవో లోకేశ్వర్‌రెడ్డి, టెన్నికల్ అసిస్టెంట్లు రెడ్డిబాషా, సాయిప్రతాప్, మనోహర్, పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ గాలేటి గిరిబాబు, పంచాయతీ వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## సారా ఊట ధ్వంసం

**– ఆర్ఎన్ తండాలో పోలీసుల దాడులు**

**తంబళ్లపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలం ఆర్ఎన్ తాండా పంచాయతీ పరిధిలో శనివారం తంబళ్లపల్లె ఎస్సై లోకేష్‌రెడ్డికి అందిన సమాచారం మేరకు ఆయన తన సిబ్బందితో మెరుపు దాడి చేసి ఓ వైపు జూదరులను మరో వైపు సారా ఊటను ధ్వంసం చేశారు. జూదం ఆడుతున్న ముగ్గురిని అందుపులోకి తీసుకొన్నారు. అలాగే సుమారు 600 లీటర్లకు పైగా ఊటతో పాటు సారా తయారీ సామగ్రిని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాల సమాచారం ఇచ్చి గ్రామంలో ప్రశాంత వాతావరణం, సస్యశ్యామలం ఉండడానికి సహకరించాలన్నారు. ఈ దాడుల్లో ఏఎస్సై రెడ్డప్ప నాయక్, హెడ్ కానిస్టేబుల్ శంకర, రవి నాయక్, రమణ, మణి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఆరోగ్యశ్రీ నిరుపేదల ఆరోగ్య రక్ష

**– మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి**

**తంబళ్లపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రవేశపెట్టిన మెగా ఆరోగ్యశ్రీ పథకం నిరుపేద రోగుల పాలిట ఆరోగ్య రక్షగా నిలిచిందని మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి ప్రశంసించారు. సీఎం ఆరోగ్యశ్రీ పథకాన్ని 25లక్షలు పెంచి నిరుపేద ప్రజా బాంధువుడిగా నిలిచారని కొనియాడారు. తంబళ్లపల్లె మండలంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సారథ్యంలో గత ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వందలాది మంది రోగులకు స్థానికంగా వైద్య సేవలందించి ఆరోగ్య వంతులుగా మారడం శుభ పరిణామమన్నారు. ఈనెల 18న జరిగే మెగా ఆరోగ్యశ్రీ అవగాహన కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రజా ప్రతినిధులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైకాపా నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## 230 జగనన్న పక్కా గృహాలకు విద్యుత్తు మీటర్లు విద్యుత్తు ఇన్‌ఛార్జి ఏఈ శేషు

**తంబళ్లపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాలతో తంబళ్లపల్లె పరసతోపు పంచాయతీలోని రెండు జగనన్న లే అవుట్లలో నిర్మిస్తున్న 230 పక్కా గృహాలకు ఉచితంగా విద్యుత్తు కనెక్షన్లు పనులు పూర్తయినట్లు విద్యుత్తు శాఖ ఇన్‌ఛార్జి ఏఈ శేషు శనివారం తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలంలో 2022-23 ఆర్థిక ఏడాదిలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకాథ్‌రెడ్డి సహకారంతో 130 మంది రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేసినట్లు చెప్పారు. 2023-24 ఏడాదికి మరో 72 మంది రైతులు ట్రాన్స్‌ఫార్మర్లు దరఖాస్తు చేసోగా అందులో 40 మంది డీడీలు చెల్లించారని త్వరలో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పక్కా ఇళ్లు స్వతహాగా నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు సైతం ఉచితంగా విద్యుత్తు కనెక్షన్లు ఇస్తామని లబ్ధిదారులు తగు వివరాలతో సహకరించాలన్నారు. ఈ విద్యుత్తు సరఫరా కార్యక్రమాలను ఫిబ్రవరి లోపు పూర్తి చేస్తామని అదే విధంగా మల్లయ్యకొండకు సైతం మహాశివరాత్రి పర్వదినంలోపు కొండకు త్రీఫేజ్ విద్యుత్తు సరఫరాకు కృషి చేస్తామన్నారు. ఆయన వెంట లైన్ ఇన్‌స్పెక్టర్లు భాస్కర్, నాగరాజు, లైన్‌మెన్లు శంకర, పీవీ రమణ, ఏఎల్ఎంలు షబ్బీర్, అమీన్, జేఎల్ఎంలు ఇంతియాజ్, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ గణిత దినోత్సవం

**మదనపల్లెక్రైం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



ఉపాధ్యాయ సంఘం నిర్వహణలో భాగంగా గణిత దినోత్సవం నిర్వహించారు. ఏపి మ్యాథమెటిక్స్ ఫోరం సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘంచే శ్రీకాకుళంలో టిఎల్ఎం నిర్వహించారు. ఈ టిఎల్ఎంలో మొదటి బహుమతినిన శ్రీకాకుళం జిల్లా డిఈఓ వేంకటేశ్వరరావు చేతులమీదుగా అందుకోవడం జరిగింది.

## జగన్ పెద్దిరెడ్డి నాయకత్వమే ముద్దు



**బి.కొత్తకోట, డిసెంబరు 16, ప్రభాతవార్త:**

రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు పరుగులు పెడుతోందని మరింత అభివృద్ధి కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తంబళ్లపల్లె నియోజకవర్గం చారిత్రాత్మక అభివృద్ధికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి నాయకత్వాలే ముద్దని వైకాపా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శనివారం బి.కొత్తకోట నగర పంచాయతీ వైకాపా నాయకుడు ఎస్ఎస్ ఫయాజ్ సారథ్యంలో బి.కొత్తకోట నగర పంచాయతీ మూడో సచివాలయం పరిధిలోని పురవీధుల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు బ్యానర్లు, ప్లకార్డులతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సలహాలు, ఎంపీ పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి సూచనలు, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆచరణతో అభివృద్ధివైపు దూసుకుపోయి ప్రజలు ముఖ్యమంత్రి జగన్ పాలనే కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. వైకాపా ప్రభుత్వాన్ని తిరిగి తెచ్చుకుని రాష్ట్రాన్ని మరో వైపు తంబళ్లపల్లె నియోజకవర్గంలో రాష్ట్రంలోనే ఓ దిక్సూచిగా నిలవడానికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలని ఇంటింటా ప్రజలకు నూరిపోశారు. వవీరు చేస్తున్న ప్రచారానికి ప్రజలు, మహిళలు, యువకులు సైతం పెద్దఎత్తున హర్షం ప్రకటిస్తూ ఘన స్వాగతం పలకడం విశేషం. వారి వెంట వాలంటీర్లు, గృహ సారథులు, వైకాపా నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## గవర్నచే ఏఆర్ సురేష్‌కు అవార్డు ప్రధానం

**మదనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



యూత్‌కరాటే శిక్షకుడు డాక్టర్ ఏఆర్.సురేష్‌కు తెలంగాణ గవర్నర్ తమిళసై చేతుల మీదుగా డబ్ల్యుకెఎంఏ ఎక్సలెన్సీ అవార్డును ప్రధానం చేశారు. అవార్డు ప్రధానంపై చెన్నై వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలమురగన్ ప్రసంశించారు. శనివారం తమిళనాడు రాజధాని చెన్నైలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ ఈ అవార్డును ఏఆర్.సురేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఏఆర్ సురేష్ కరాటేలో చేసిన సేవలకు గుర్తింపుగా అవార్డును ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఎంతో మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో బహుమతులకు ఎంపిక చేసిన ఆయనను పలువురు ప్రసంశించారు. అవార్డు రావడం పట్ల ఏఆర్ సురేష్ పలువురికి అభినందనలు తెలిపారు.

## కోళ్ళబైలులో జనసేన, టిడిపి ఇంటింటా ప్రచారం



**మదనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

రూరల్ మండలంలోని కోళ్ళబైలు గ్రామ పంచాయితీ బాబుకాలనీలో తెలుగుదేశం, జనసేన పార్టీలు ఉమ్మడిగా శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు, ఉమ్మడి చిత్తూరుజిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దారం అనితల ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను కరపత్రాల ద్వారా ఇంటింటా తీసుకొని ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో జనసేన, టిడిపిని ఆదరించి గెలిపించాలని కోరారు. వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపి వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి పార్టీలైన జనసేన, టిడిపిలను ఆదరించాలన్నారు. వీరు గత 35రోజులుగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధరణి రాయల్, ఆకుల శంకర్, మల్లిక, చంద్రశేఖర్, శ్రీనివాసులు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా క్రైస్తవ విభాగ ఛైర్మెన్‌గా జాన్‌బాబు

**మదనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



అన్నమయ్య జిల్లా క్రైస్తవ అనుబంధ విభాగానికి ఛైర్మెన్‌గా జాన్‌బాబును నియామకం చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి నియామకపు ఉత్తర్వులు వచ్చాయి. ఛైర్మెన్‌తో పాటు 35మందిని కార్యవర్గసభ్యులుగా నియామకం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాన్‌బాబు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తనను అన్నమయ్యజిల్లా క్రిస్టియన్ విభాగం ఛైర్మెన్‌గా నియామకం చేయడం పట్ల అభినందనలు తెలిపారు. జిల్లాలో క్రిస్టియన్ల సమస్యలను గుర్తించి పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెలుతానన్నారు.

## ఉద్యోగుల పట్ల చిచ్చుపెట్టడం మానుకోవాలి

**ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ**



**మదనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

అంగన్‌వాడీలు, సచివాలయ ఉద్యోగుల పట్ల చిచ్చుపెట్టడం మానుకోవాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. శనివారం అంగన్‌వాడీల సమ్మెలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలపై అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె చేస్తుంటే వారి సెంటర్ల తాళాలు పగలుకొట్టి భయభ్రాంతులకు గురిచేస్తే సమస్యలు పరిష్కారం కావని తెలిపారు. సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పోలీసులు మధ్య చిచ్చుపెట్టే కార్యక్రమాన్ని మానుకోవాలన్నారు. ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘ నాయకులు పిలపించి సమస్యను పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే కార్యకర్తల సమ్మె మరింత ఉధృతం అవుతుందన్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయాలను ఏర్పాటు చేస్తే అంగన్‌వాడీలు ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ కార్యదర్శి తిరుమల, అంగన్‌వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బలిజ సంఘానికి రూ.5లక్షలు విరాళం

**మదనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



బలిజ సంఘానికి కె.అమరనాథ్ రూ.5లక్షలు విరాళం అందజేశారు. పట్టణ సమీపంలోని పుంగనూరురోడ్డు వై జంక్షన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహ కాంపౌండ్ వాల్‌కు అవసరమైన నిధులను అమరనాథ్ విరాళంగా అందజేశారు. ఈ నగదును శనివారం అమరనాథ్ సతీమణి యమున బలిజసంఘం జేఏసి నాయకులు వైఎస్.మునిరత్నంకు అందజేశారు. ఈసందర్భంగా అమరనాథ్ మాట్లాడుతూ తమకు ఎంతో ఇష్టమైన క్రిష్ణదేవరాయుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. గతంలో మల్లికార్జున సర్కిల్‌లో ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణకు తనవంతు సహాయసహకారంగా నిధులు విరాళంగా ఇచ్చానన్నారు. ఆదివారం జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అధికసంఖ్యలో బిలజ సంఘం నాయకులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

## డిజిపిచే హెడ్‌కానిస్టేబుల్‌కు అవార్డు

**మదనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



డిజీపి రాజేంద్రనాథ్‌రెడ్డి నుండి నిమ్మనపల్లె పిఎస్ హెడ్ కానిస్టేబుల్ శివరామ క్రిష్ణ ఉత్తమ అవార్డును శనివారం అందుకొన్నారు. శివరామ క్రిష్ణ ప్రత్యేక శ్రద్ధ వహించి వివిధ కేసులను త్వరితగతిన చేదించడమే కాకుండా, నాటుసారా, జూదాలు, కోడి పందాలు, నేరాలను అరికట్టడంలో కీలకంగా వ్యవహరించారు. ఈయన సేవలను గుర్తించి విజయవాడలోని డిజీపి కార్యాలయంలో శివరామక్రిష్ణ ఈ అవార్డును అందుకొన్నారు. ఆయనను నిమ్మనపల్లె ఎస్ఐ రామక్రిష్ణ, పోలీస్ స్టేషన్ సిబ్బంది అభినందించారు.

## జిల్లా వైసిపి బిసి జాయింట్ సెక్రటరీగా బాలాజి

**రామసముద్రం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



మండలంలోని చొక్కాండ్లపల్లె గ్రామ పంచాయితీకి చెందిన టి.బాలాజి అన్నమయ్య జిల్లా వైసిపి బిసి జాయింట్ సెక్రటరీగా నియమితులయ్యారు. బాలాజీ మాట్లాడుతూ నాకు జిల్లా స్థాయిలో పదవి లభించినందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాలకు మండల వైసిపి ప్రతినిధులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## కేంద్ర పథకాలను అందించడమే వికసిత్ లక్ష్యం

**బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్**




**ములకలచెరువు, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వ పథకాలు అందించడమే వికసిత్ భారత్ సంకల్పయాత్ర లక్ష్యమని బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ అన్నారు. శనివారం పిటిఎం మండలంలోని తుమ్మరకుంట గ్రామ సచివాలయం పాల్గొని ఆయన మాట్లాడారు. నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పథకాల గురించి వివరించారు. కుల వృత్తుల వారికి విశ్వకర్మయోజన పథకం ద్వారా అందించే లబ్ధి, రైతన్నలకోసం కేంద్రం భరించే సబ్సిడీ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గిరిధర్‌రెడ్డి, సర్పంచ్ లోకేష్, బిజెపినియోజకవర్గ ఇన్‌చార్జ్ మంగరాజు, ప్రోగ్రాం కన్వీనర్ మనోహర్‌గౌడు, రాష్ట్ర కార్యదర్శి గోపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లెం శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నియోజకవర్గ మద్దతుదారుల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలిగా కవితమ్మ

**రామసముద్రం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలిగా గౌనివారి కవితమ్మ ఎన్నికైనట్లు మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తెలిపారు. మదనపల్లెలో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కవితమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కవితమ్మ మాట్లాడుతూ పార్టీ తనకు అప్పగించిన బాధ్యత పట్ల పార్టీ విధివిదానాలకు కట్టుబడి ఉంటానని తెలిపారు. రామసముద్రం మండలం టిడిపి అధ్యక్షులు విజయకుమార్ గౌడు సతీమణి కావడం విశేషం.

## రెండవరోజు కొనసాగిన అంగన్‌వాడీల స్వాధీన క్రియ



**ములకలచెరువు, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

అంగన్‌వాడీలు సమ్మె చేయడంతో రెండవ రోజు పిటిఎం మండలంలోని మినీ అంగన్‌వాడీలు కేంద్రాలను స్వాధీన పరుచుకొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలుకొట్టి గ్రామస్థుల సమోంలో పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకొన్నారు. శనివారం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహాన్ని పంపిణీ చేయలేదు.

## సర్పంచి చొరవతో మంచినీటి సమస్య పరిష్కారం

**కలికిరి, డిసెంబరు 16 ప్రభాతవార్తః**



కలికిరి మండల పరిధిలోని మర్రికుంటపల్లె పంచాయతీలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉండటతో గ్రామానికి చెందిన గాజుల కురవరపల్లె గ్రామస్తులు మర్రికుంటపల్లె సర్పంచి రెడ్డిరామ్ దష్టికి తీసుకెళ్లిగా స్పందించిన సర్పంచి రూ.4లక్షలు ఖర్చుచేసి మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు బోరు డ్రిల్లింగ్ శనివారం చేయించారు. దీంతో గాజులకురవపల్లె గ్రామస్తులు మహిళలు మంచి నీటి సమస్య పరిష్కారం అవుతుండటంతో సర్పంచి చొరవను అభినందించారు. ఇదే కాకుండా గ్రామంలో ఏపల్లెలోనైనా మంచినీటి సమస్య, వీధిలైట్లు మురుగు నీటి కాలువలు, మోటర్ల మరమ్మతులకు గురువుతున్నా వెంటనే తన సొంత డబ్బులు సైతం లెక్కచేయకుండా ఖర్చుపెట్టి సమస్యను పరిష్కరిస్తుండటంతో అటు అధికారులు, ఇటు గ్రామస్తులు సర్పంచిని అభినందిస్తున్నారు.

## ఆధునిక పద్ధతిలో కాలువల నిర్మాణం

**సర్పంచి జీనత్ షఫీ**



**పీలేరు, డిసెంబరు 16 ప్రభాతవార్తః**

పట్టణంలోని 1,2,3 వార్డులలో సుమారు 1500 మీటర్లు కొత్త కాలువల నిర్మాణం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధరెడ్డి.ఎంపీపీ సతీష్‌రెడ్డి సహకారంతో గ్రామ పంచాయతీ నిధులతో సర్పంచి షేక్ జీనత్‌షఫీ ఆధ్వర్యంలో శనివారం కొత్త కాలువల నిర్మాణం ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువ నాయకులు ఎంపీ పీఆర్వో ఉదయ్‌కుమార్, మైనారిటీ జనరల్ సెక్రటరీ హుమయూన్, నరేష్‌రెడ్డి, ఈవో ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## 110 కుటుంబాలు టీడీపీలో చేరిక

**– ఘనంగా బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ**



**పెండ్లిమర్రి, డిసెంబరు 16, ప్రభాతవార్త:**

కొండూరు గ్రామంలో శనివారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కమలాపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జి పి.నరసింహా రెడ్డి మరియు యువ నాయకులు లక్ష్మిరెడ్డిలు పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి తెదేపా ప్రభుత్వం వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజల సమస్యలు తీరుతాయని చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మండలంలోని 110 కుటుంబాలు తెదేపాలోకి చేరడంతో వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, టీడీపీ నాయకులు కిశోర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, నాగ సుబ్బయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## దళితుల సమస్యలను పరిష్కరించని తహశీల్దారును సస్పెండ్ చేయాలి



**కేవి.పల్లె, డిసెంబరు 16 ప్రభాతవార్తః**

స్థానిక తహశీల్దారు కార్యాలయం ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గత ఆరు నెలల నుంచి దళితుల సమస్యలను పరిష్కరించకుండా అవినీతికి పాల్పడుతున్నటువంటి తహశీల్దారుపై ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి విధుల నుంచి తొలగించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల సమస్యలపై ఎన్నో సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తూ దళిత నాయకుడు ముల్లంగి చంద్రయ్యపై అక్రమంగా కేసు పెట్టినటువంటి తహశీలార్దు నరసింహులు వైఖరిని ఖండిస్తున్నామన్నారు. భారత రాజ్యాంగానిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్ కోటను ఉపయోగించుకుని ఉద్యోగం పొందిన గిరిజన అదికారి తన ఉద్యోగ ధర్మాన్ని విస్మరించి తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజా సమస్యల గురించి మాట్లాడటానికి వచ్చిన దళిత ప్రజా సంఘాల సీనియర్ నాయకులు చంద్రయ్య , సహ ఉద్యమకారుల సమస్యలను వినకుండా సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. ఇదేమిటని ప్రశ్నించి తహశీల్దారు వైఖరిని వ్యతిరేకించినందుకు అక్రమ కేసులు పెట్టారు. అధికారులు చేయని పక్షంలో ప్రజా సంఘాల నాయకులు అందరూ కలిసి ఉద్యమాన్ని ఉదతం చేస్తూ మహా దర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సుధాకర్‌బాబు, నారాయణ, రమణ, రామాంజులు, పురుషోత్తం, సురేష్, ఆంజినేయులు, ప్రసాద్, మల్లికార్జున, తిమ్మయ్య అశోక్, నిరంజన్‌కుమార్, వేణు, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘన విజయం సాధించిన లోకేష్ యువగళం పాదయాత్ర

**తెదేపాకు బీసీలు, బ్యాక్‌బోన్ లాంటివారు**

**తెదేపా రాష్ట్ర బీసీ కార్యదర్శి పురం రామమూర్తి**

**పీలేరు, డిసెంబరు 16 ప్రభాతవార్తః**



తెదేపా మాజీ మంత్రి యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్రంలో సంచలనం సష్టించి రాష్ట్ర ప్రజల్లో పెనుమార్పు తీసుకొచ్చిందని తెదేపా అనుబంధ సంఘం రాష్ట్ర బీసీ కార్యదర్శి పురం రామమూర్తి పేర్కొన్నారు. ఈఏడాది జనవరి 27న కుప్పంలో ప్రారంభమైన యువగళం పాదయాత్ర వైసీపీ నాయకుల నుంచి ఎన్నో అవరోధాలు ఎదురైనా లోకేష్ తనగళాన్ని వినిపిస్తూ రాష్ట్రంలో 10 ఉమ్మడి జిల్లాలు 92 నియోజకవర్గాలు దిగ్విజయంగా కొనసాగిన పాదయాత్రకు ప్రజలు నీరాజనం పలికారన్నారు. మూడు వేల కిలోమీటర్లు సుదీర్ఘ పాదయాత్రలో బడుగు, బలహీన వర్గాలు, కార్మికులు, కర్షకులు, మహిళలు ప్రతి సంఘానికి కులమతాలకు అతీతంగా వైసీపీ ప్రభుత్వంలో మోసపోయిన ప్రతి ఒక్కరికి అండగా నిలిచి తెదేపా అదికారంలోకి రాగానే ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం కట్టుబడి ఉన్న లోకేష్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. లోకేష్ అన్న వ్యక్తి రాజకీయాలకు పనికిరాడని హేళన చేశారు. కానీ తాత తండ్రి మాజీ సీఎంలు అంటూ ఏనాడు గర్వంగా చెప్పుకోలేదు సాధారణ వ్యక్తిగా రాజకీయాల్లోకి వచ్చి బాధితులకు భరోసానిస్తూ రాజకీయాలంటే కులాల మధ్య చిచ్చు రేపడం కాదు అంటూ ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని నింపి పార్టీని పటిష్టం చేస్తూ నెంబర్‌వన్ నాయకుడిగా చరిత్ర సష్టించి రాష్ట్రంలో నవశకాన్ని నిర్మించపోతున్నారన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో బీసీలు కోల్పోయిన రిజర్వేషన్లు, కార్పోరేషన్లు, ఉద్యోగాలు పునరుద్ధరణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావటానికి తెదేపా అధినేత చంద్రబాబు కషిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 40 శాతం పైగా ఉన్న బీసీలు తెదేపా బ్యాక్ బోన్‌గా నిలిచారని బీసీల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించే వరకు మా పోరాటం ఆగదు

**గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాధనాయక్**




**పీలేరు, డిసెంబరు 16ప్రభాతవార్తః**

అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఐదవరోజు జరుగుతున్న నిరవధిక సమ్మెకి సంఘీభావంగా గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధానకార్యదర్శి విశ్వనాధనాయక్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్, సీఐటీయూ ఏఐటీయూసీ జిల్లా నాయకులు వెంకటరరామయ్య, నరసింహులు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతానన్న సీఎం హామీ నీటి మీద వ్రాతలుగా మిగిలిందని అంగన్‌వాడీ వర్కర్లు, వెల్పేల్లు మినీ వర్కర్సును ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని , కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం మినీసెంటర్లకు మెయిన్ సెంటర్లుగా మార్చి కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సెంటర్లు పర్యవేక్షణ పేరుతో ఫుట్ కమిషనర్ మరియు రాజకీయ నాయకులు అనేకమంది విజిట్ల పేరుతో అవమానిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని సర్వీసులో ఉండి చనిపోయిన కనీసం ఆకుటుంబాలను ఆదుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్సు, యూనియన్ జిల్లా కన్వీనర్ కాక్రమెడ్ నాగేశ్వర, ఏఐటీయూసీ , సీఐటీయూసీ, కార్మికులు రూపారాణి, సుహాసిని, శోభ, సరళమ్మ, శారద, రామేశ్వరి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ అంగన్వాడీ కార్యకర్తలకు అండగా ఉంటుంది



బ్రహ్మంగారిమఠం , డిసెంబరు 16 ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు, వర్కర్లు న్యాయమైన సమస్యలపై చేపడుతున్న సమ్మెకు మా తెలుగుదేశం అండగా ఉంటుందని టీడీపీ మైదుకూరు ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ అంగన్వాడీ కార్యకర్తలు, వర్కర్లకు భరోసా ఇచ్చారు. శనివారం తహశీల్దారు కార్యాలయం నందు నాలుగవ రోజు సమ్మెకు మద్ధతు ప్రకటించి ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల హామీలలో తెలంగాణా రాష్ట్రం ఇచ్చినదానికంటే ఒక వెయ్యి రూపాయలు అధికంగా ఇస్తామని హామీ ఇచ్చి దాదాపు ఐదు సంవత్సరాలు కావస్తున్నా ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో పాటు వారి న్యాయమైన కోర్కెలను నిరసన రూపంలో తెలియజేస్తుంటే అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులకొట్టి వాలంటీర్లతో అంగన్వాడీ కేంద్రాలు నడుపుతామనడం సిగ్గుచేటన్నారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన వెంటనే అంగన్వాడీ సమస్యలు పరిష్కరిస్తామని ఆయన అన్నారు. సీఐటీయూ అనుబంధ సంస్థ ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గండి సునీల్‌కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు న్యాయం జరిగేవరకు సీఐటీయూ తరఫున రాష్ట్ర స్థాయిలో ఇంకా ఎక్కువగా సమ్మెను ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. అలాగే నాడు-నేడు పేరుతో భవనాల రంగులు మారాయే తప్ప విద్యార్థుల సమస్యలు తీరడం లేదని గ్రామాలలోని పాఠశాల విద్యార్థులను ఉన్నత పాఠశాలలో విలీనం చేయడం ద్వారా విద్యార్థుల సమస్యలు పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు సన్నపూరి శ్రీను, టీడీపీ నాయకులు అయిన మేకల రమణయ్య యాదవ్, సుధాకర్ యాదవ్, పూజా శివయ్య యాదవ్, నాగచంద్రుడు, ఈశ్వర్ రెడ్డి, జయరామిరెడ్డి, నరసింహులు, రఘుతోపాటు ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల వ్యవస్థను నిర్వీర్యం చేశారు

### యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి



బద్వేలు , డిసెంబరు 16 ప్రభాతవార్త :

వైసీపీ ప్రభుత్వంలో సర్పంచ్‌ల వ్యవస్థ నిర్వీర్యం చేసి గ్రామాలు అభివృద్ధి జరగకుండా వ్యవస్థలను నాశనం చేశారని యవనేత రితేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం అగ్రహారం సిద్దవరం, మునగాపల్లె, చల్లగిరిగెల, క్రిష్ణంపల్లె, ఎగువపల్లె, వెంకట రామాపురం గ్రామాల మీదుగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా యువనేత రితేష్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివద్ధిపై దృష్టిపెట్టలేదన్నారు. కేవలం బటన్ నొక్కుతూ తాడేపల్లి గూడెం దాటి రాని పరిస్తితి ఏర్పడిందన్నారు. చంద్రబాబు హయాంలోనే గ్రామాలన్ని అభివృద్ధి చెందాయని ఇప్పటివరకు 5 సంవత్సరాలలో గ్రామాల అభివృద్ధి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయడం లేదన్నారు. సర్పంచ్‌ల వ్యవస్థ నిర్వీర్యం చేసి పంచాయతీలకు ఒక్క రూపాయి ఇవ్వకుండా కేవలం సర్పంచ్‌లను ఆట బొమ్మలుగా చేసి నిధులన కూడా ఇతర అవసరాలకు వాడుకునే గ్రామాలలో అభివృద్ధి లేకుండా చేశారన్నారు. వ్యవస్థలను దుర్వినియోగం చేయడమే కాకుండా తన కనుసైగల ద్వారా పాలన సాగిస్తూ ఎక్కడేగాని అభివృద్ధి అనే మాట లేకుండా కేవలం చేశారన్నారు. ఈ పాలనపై ప్రజలు విసిగిపోయారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడీపీ కి మద్దతు ఇచ్చేందుకు సిద్దంగా ఉందన్నారు. ఈ పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి రోశన్నలు ఉన్నారు.

# తగ్గేదెలే.. అంగన్‌వాడీల సమ్మె 5వరోజు

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ సమ్మెపై మొండి వైఖరి మానుకొని తక్షణమే సమస్యలు పరిష్కారం చేయాలని అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు సుకుమారి ప్రభావతి ఓబులమ్మ పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లె ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట 5వ రోజు నల్ల రిబ్బన్లతో మోకాళ్లపై జరిగిన నిరసన కార్యక్రమంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐదు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె లక్ష మంది చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదని దీని మూలంగా గర్భిణీలు, బాలింతలు ప్రీ స్కూలు పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందని, సమ్మెకు ముందు సమ్మె తరువాత రాష్ట్ర మంత్రివర్గ కమిటీ, అధికారులు, యూనియన్‌తో చర్చలు జరిగి ఎటువంటి పరిష్కారం చూపకపోవడం సరైన పద్ధతి కాదని చర్చల పేరుతో కాలయాపన చేయడం ఏ రకమైనటువంటి వైఖరి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని జీతాలు పెంపు, గ్రాడ్యుటీ, పెన్షన్ వంటి ప్రధాన సమస్యల పరిష్కారం చేయకుండా ఇతర అంశాలపై చర్చించి చర్చల పేరుతో సాధారణ ప్రజానీకాన్ని అంగన్‌వాడీని తప్పుదోవ పట్టించే ప్రయత్నం మానుకోవాలని తక్షణమే తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శారద, రుక్మి యూనియన్ నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాల సమగ్రాభివృద్ధి

### – పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రుల తోడ్పాటు అవసరం

### – ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి

సంబేపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త:

తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాల సమగ్ర అభివృద్ధి సాధ్యమని ప్రధానోపాధ్యాయులు డా.మడితాటి నరసింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 400 మందికి ఎపైగా విదద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందిస్తే పాఠశాల అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తూ ఉన్నారన్నారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు కూడా కష్టపడి చదవాలన్నారు. ఇంటి దగ్గర తమ పిల్లల నడవడికను విద్యార్థులు జాగ్రత్తగా గమనించాలన్నారు. మార్చిలో నిర్వహించే పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించ దానికి ఇప్పటి నుంచే ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ బుజ్జిరెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎంఈవో ఆధ్వర్యంలో సైన్స్‌ఫెయిర్

జమ్మలమడుగు, డిసెంబరు 16, ప్రభాతవార్త:

జమ్మలమడుగు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం పీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌ను ఎంఈవో రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముగ్గురు సైన్స్ ఉపాధ్యాయుల కమిటీ తీసుకొని ఉత్తమ ఎక్స్‌పరమెంట్‌లను మూడింటిని ఎన్నుకోవడం జరిగింది. వారు జిల్లా స్థాయిలో జరిగే సన్స్ ఎగ్జిబిషన్‌కు హాజరయ్యేందుకు సిద్ధంగా ఉండాలని ఎంఈవో తెలిపారు.

# సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

దువ్వూరు, డిసెంబరు 16, ప్రభాతవార్త:

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమంతో పాటు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎడమడక గ్రామంలో సుమారు రూ.20లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించారు. అలాగే ఎడమడక, నారాయణపల్లె గ్రామాల్లో 16 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాల పట్టాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ సంక్షేమం పేరుతో నవరత్నాలు తీసుకొచ్చి పేదలందరికీ అందేలా చేశారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలు 90% అమలు చేసిన ఘనత ప్రభుత్వానిదే అన్నారు. 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతోనే ఓటమి చెందారన్నారు. డ్వాక్రా మహిళల రుణమాఫీ, రైతు రుణమాఫీ అమలు చేయలేదని పసుపు కుంకుమ పేరుతో మహిళలను మోసం చేయాలని చూసి ఓటమి చెందారని విమర్శించారు. ప్రభుత్వం జనవరి 1 నుంచి రూ.3వేలు వృద్దులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్లు అందజేస్తున్నామని దేశంలో రూ.3వేలు పించను ఒక్క ఏపీలోనే అందుతోందన్నారు. సచివాలయ వ్యవస్థ, వాలంటీరు వ్యవస్థ వల్ల పేదలకు ప్రతి ఒక్క పథకం అవినీతి లేకుండా అందుతోందన్నారు. వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లో 35 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు కూడా అందుబాటులో ఉంచారన్నారు. అలాగే పేదలకు 90 రోజుల్లో ఇళ్ల లేని వారికి ఇంటి స్థలం ఇచ్చేందుకు ఏర్పాటు చేశామని అందులో భాగంగా ఎడమడకలో 10, నారాయణపల్లెలో 6 మందికి పత్రాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ కృష్ణయ్య, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దారు రమాకుమారి, డీఈ మల్లేశ్వర్‌రెడ్డి, ఏఈ సుబ్రమణ్యం, వైద్యాధికారి సురేష్‌బాబు, జిల్లా వ్యవసాయ సలహాదారు కానాల ఓబులకొండారెడ్డి, శ్రీకాంత్, నాగరాజు, ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్లతో కలిసి సెమీ క్రిస్మస్ జరుపుకున్న భూపేష్‌రెడ్డి



జమ్మలమడుగు, డిసెంబరు 16, ప్రభాతవార్త:

జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని టౌన్ చర్చిలో జమ్మలమడుగు నియోజకవర్గం ఆరు మండలాలలోని చర్చిల పాస్టర్లతో కలిసి కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే పాస్టర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పాస్టర్లందరూ సహృదయంతో తన కోసం మరియు తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రార్థన చేయమని కోరారు. అనంతరం ఆరు మండలాల నుంచి వచ్చిన పాస్టర్లకు వస్త్రాలు పంపిణీ చేసిన తరువాత అక్కడున్న పాస్టర్లు కూడా భూపేష్‌రెడ్డికి సన్మానం చేసి ఆయన 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలవాలని ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో చదిపిరాళ్ల రమేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, నెల్సన్‌కుమార్, జయచంద్ర, ఫిలిప్, దేవమ్మ, నాగరాజు, ఆరు మండలాలలోని చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు.

# పార్శిల్స్, కొరియర్ సర్వీసులపై ఎస్ఈబి అధికారులు తనిఖీ



పీలేరు, డిసెంబరు 16 ప్రభాతవార్తః

పట్టణంలోని రైల్వేస్టేషన్, ఆర్టీసీ కార్గోసర్వీస్, డీటీడీసీ, వీఆర్ఎల్, నవత, ఎస్డీఆర్ఎల్, క్రాంతి, ఎస్ఆర్ఎంటీ, గరుడ, ఇంద్ర, హెచ్ఎంటీ పార్శిల్స్, కొరియర్ సర్వీసుల నందు ఎస్ఈబీ ట్రైనీ ఇన్స్‌పెక్టర్ సూపరింటెండెంట్ బి.వినోద్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనికీ చేశారు. పార్శిల్స్ మరియు కొరియర్ సర్వీసులలో గంజాయి అక్రమ రవాణా జరగకుండా ముందస్తు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. 2022 గ్రూప్-1 బ్యాచ్ ఎస్ఈబీ ట్రైనీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ వినోద్‌కుమార్ నేతత్వంలో ఎస్ఈబీ ఎస్సై లక్ష్మీనరసయ్య, సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు. పార్శిల్స్, కొరియర్ సిబ్బందికి పలు సూచనలు సూచించారు. డాకుమెంట్సు, గూడ్స్ డిక్లరేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన మీదనే ట్రాన్సు పోర్టుకు అనుమతించాలని వచ్చిన పార్శిల్స్‌లో మత్తు, గంజాయి పదార్థాలు లేవని నిర్ధారణకు వచ్చాకే డెలివరి ఇవ్వాలని సిబ్బందికి సర్క్యులర్ జారీచేశారు.

# ప్రతి విద్యార్థి లక్ష్యం వైపు పయనించాలి

### న్యూఢిల్లీ డిఆర్‌డిఓ డైరెక్టర్ జనరల్ హుడా



కురబలకోట, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

ప్రతి విద్యార్థి తమ లక్ష్యంకోసం ఇష్టపడి,కష్టపడి చదవాలని న్యూఢిల్లీ డిఆర్‌డిఓ డైరెక్టర్ జనరల్ ఎంకె.హుడా అన్నారు. శనివారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రెషర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్ జనరల్ హుడా, కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్‌చౌదరిలు జ్యోతి ప్రజ్వళనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిదిగా పాల్గొన్న డైరెక్టర్ జనరల్ హుడా మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తమ లక్ష్యం కోసం ఇష్టపడి, కష్టపడి సాధిస్తే ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చునని తెలిపారు. విద్యార్థి దశ ఎంతో ముఖ్యమని దానిని ఎంజాయ్ చేయాలన్నారు. విద్యార్థి దశ జీవితానికి పునాదివంటిందన్నారు. ఎంజాయ్ చేస్తూ లక్ష్యాన్ని సాధించాలన్నారు. వీరు ఏ రంగాన్ని ఆసక్తిగా ఎంచుకొన్నారో దానిపై పట్టు సాధించాలన్నారు. మీ కలలు సాకారం మీ చేతుల్లోనే ఉందని గుర్తించుకోవాలన్నారు. సమాజానికి దోహదపడే కొత్త పరిశోదనలు చేయాలని ఆయన కోరారు. కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి మాట్లాడుతూ మీ తల్లిదండ్రుల కళలను సాకారం అయ్యేందుకు మీ భవిష్యత్తును ఉన్నత స్థానాలకు తీసుకెళ్ళేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. బిటెక్, ఎంసిఏ విద్యార్థులకు రెండు సంవత్సరాలు చాలా ముఖ్యమని అన్నారు. డిపెన్స్ రీచర్చ్ డెవలప్‌మెంటు అనేది ఎంతో ముక్యమైన సంస్థ అని డిపెన్స్‌కు సంబందించిన పరిశోదనలు దేశానికి అందిస్తున్నాయని అది ప్రపంచానికి చాటుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ అకాడమి అధ్యక్షులు నాదేళ్ళ ద్వారకనాథ్, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, కోఆర్డినేటర్ చంద్రమోహన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకొన్నాయి.

# చంద్రబాబు, అచ్చెన్నాయుడులను కలిసిన తౌహీద్‌ఖాన్

చిన్నమండెం, డిసెంబర్ 16(ప్రభాతవార్త):



విజయవాడలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడులను చిన్నమండెం మండల తెలుగు యువత అధ్యక్షుడు తౌహీద్‌ఖాన్ కలిశారు. రాబోయే 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయానికి తెలుగు యువత నాయకులు కృషి చేయాలని సూచించినట్లు తౌహీద్‌ఖాన్ తెలియజేశారు.

# వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర లక్ష్యసాధనలో ప్రజలే భాగస్వాములు



గాలివీడు, డిసెంబర్ 16(ప్రభాతవార్త):

వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర లక్ష్యసాధనలో ప్రజలే భాగస్వాములని ఎంపీడీఓ శేఖర్‌నాయక్ పేర్కొన్నారు. మండలంలోని గోరాన్‌చెరువు గ్రామం గ్రామ సచివాలయం ఆవరణంలో సర్పంచ్ దీప్తి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శేఖర్‌నాయక్, వైస్ ఎంపీపీ-2 శ్రీనివాసులు, సర్పంచ్ దీప్తి తదితరులు ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్యయోజన, పోషణ్ అభియాన్ ఉజ్వల 2.0, పీఎం ఆవాస్ యోజన తదితర స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివక్షకు తావులేకుండా సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నినాదంతో 2047లోపు భారత్‌ను బాగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం విశేష కషి చేస్తున్నారని అన్నారు. అనంతరం నవభారత నిర్మాణంలో అమృతకాలం విశిష్టత, వికసిత్ భారత్ సంకల్పయాత్ర ఔన్నత్యంపై ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్‌గా అందించిన సందేశాన్ని అక్కడున్న ప్రజలు తిలకించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దీప్తి, ఉప సర్పంచ్ అంజలి, మాజీ ఎంపీటీసీ చిన్నరెడ్డి, సచివాలయ కన్వీనర్లు వెంకటాద్రి, బ్రహ్మానందరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సరోజమ్మ, వైకాపా నాయకులు వెంకటశివారెడ్డి, దాసరి మధుసూధన్‌రెడ్డి, శివగంగిరెడ్డి, అరవింద్‌రెడ్డి, గోపాల్, అన్నారెడ్డి, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోవిందనామస్మరణతో...

పుల్లంపేట, డిసెంబరు 16 ప్రభాతవార్త

రాజంపేట మండలం ఆకేపాడు ప్రాంతం నుంచి ప్రారంభమైన తిరుమల పాదయాత్ర శనివారం ఉదయం పుల్లంపేట మండలం గుండా వెళ్లింది. ఈ సందర్భంగా పుల్లంపేట మండల సరిహద్దులో అనంతయ్యగారిపల్లెకు చెందిన కుమారెడ్డి, కెఎన్ఆర్ గార్డెన్స్‌కు చెందిన రంగారెడ్డిలు స్వాగతం పలికారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పాదయాత్ర బృందం నేషనల్ హైవేలో గోవిందనామస్మరణగావిస్తూ పాదయాత్ర కొనసాగించారు. ఈ పాదయాత్ర వెంట వందలాది మంది భక్తులు తిరుమలకు బయలుదేరి వెళ్లారు. తిరుమల పాదయాత్ర బృందానికి అడుగడుగునా స్వాగతం పలుకుతూ వైఎస్ఆర్‌సిపి నేతలు ఫ్లెక్సిలతో స్వాగతం పలికారు.

# వచ్చే ఎన్నికల్లో ఆంధ్ర ఐటి నిపుణులు చంద్రబాబు రుణం తీర్చుకోవాలి

### టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు



రాజంపేట అర్బన్, డిసెంబరు 16 ప్రభాతవార్త

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఐటి పరిశ్రమ ఏర్పాటుతో పాటు విస్తృతంగా అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించి ప్రపంచానికి తెలుగువారి సత్తా చాటిన తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు రుణం తీర్చుకునేందుకు ఐటి నిపుణులకు వచ్చే ఎన్నికలే ప్రధానమని అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. శనివారం బెంగుళూరు టిడిపి ఫోరం సర్వసభ్య సమావేశంలో రాజంపేట ప్రాంత ఐటి నిపుణుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటి నిపుణులు తమ రుణం తీర్చుకొనేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై సాంకేతికపరమైన సలహాలు, సూచనలు ఇచ్చి అధికారపక్షం ఆటలు కట్టించేందుకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ఐటి నిపుణులు జగన్‌మోహన్‌రాజును ఘనంగా సన్మానించారు. సమావేశంలో రాజంపేట టిడిపి పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, పుంగనూరు ఇన్‌ఛార్జి చల్లా బాబు తదితరులు పాల్గొన్నారు.

# కరమలవారిపల్లెకు చేరుకున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

జమ్మలమడుగు, డిసెంబరు 16, ప్రభాతవార్త:

దేశ వ్యాప్తంగా ప్రజలకు మోదీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలనుతెలిపే కార్యక్రమంలోభాగంగా శనివారం జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండలం కరమలవారిపల్లె గ్రామానికి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర రథం చేరుకుంది. మాజీ మంత్రి ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి మరియు ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు డా.రాజేష్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో ప్రభుత్వం తరుపున పంచాయతీ సెక్రటరీ శ్రీహరి హెల్త్ ఆఫీసర్, హౌసింగ్ ఏఈ శివ శంకర్‌రెడ్డి, ఐసీడీఎస్, సీడీపీవో రాజేశ్వరిదేవి, పీడబ్ల్యూఎస్ నుంచి చెన్నప్ప, మెడికల్ ఆఫీసర్ సభిత, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ప్రసాద్, వెటర్నరీ డాక్టర్ రాఘవేంద్ర అలాగే బీజేపీ నుంచి జమ్మలమడుగు అసెంబ్లీ కన్వీనర్ సీజే కొండయ్య, కరమలవారిపల్లె సర్పంచ్ పుల్లారెడ్డి, వేపరాల సర్పంచ్ శ్రీదేవి భర్త రంగనాయకులు, రాయలసీమ మైనార్టీ మోర్చా జోనల్ ఇన్‌ఛార్జి మహ్మద్ రఫీ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి, శేషారెడ్డిపల్లె సర్పంచ్ గురుశేఖర్‌రెడ్డి, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షులు ఉండేల పవన్‌కుమార్‌రెడ్డి, కిసాన్‌మోర్చా కోశాధికారి లక్ష్మీనారాయణ, మహిళా మోర్చా ఉపాధ్యక్షులురాలు మల్లేశ్వరి మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 24న ఉచిత మెగా వైద్య శిబిరం

### – మాజీ జడ్పీటీసీ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా

వేంపల్లె, డిసెంబర్ 16, ప్రభాతవార్త ః


వేంపల్లెలో ఈనెల 24న డాక్టర్ బాషా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు జడ్పీటీసీ మాజీ సభ్యుడు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా తెలిపారు. శనివారం ఆయన వేంపల్లెలో విలేకర్లతో మాట్లాడుతూ గ్యాస్ట్రిక్, జీర్ణశయ సమస్యలు, లివర్, కిడ్నీ, ప్రొస్టేట్, లైంగిక సంబంధిత వ్యాధులు, చర్మవ్యాధులకు ఆయా విభాగాలలో నిష్ణాతులైన సూపర్‌స్పెషాలిటీ వైద్యులచే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక బాషా హాస్పిటల్‌లో ఆదివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఉచితంగా వైద్యసేవలు అందిస్తామన్నారు.



ఈరోజు ముక్కువారి పల్లి నందు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తన 21 తిరుమల పాదయాత్ర చేయుచున్నారు. వారికి మరియు ఆకలేపాటి అనిల్ కుమార్ రెడ్డికి, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డికి సంఘీభావం తెలియజేసిన కడప మార్కెట్ కమిటీ చైర్మన్ నాగయ్య, జెడ్పీటిసి వెంకటసుబ్బయ్య, రిలయన్స్ మాధ వ రెడ్డి, జై చంద్ర రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, రామ్ గంగిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రఘునాథ రెడ్డి, తదితరులు ఆకేపాటి బ్రదర్స్ కి సంఘీభావం తెలియజేసినారు.

# అంగన్వాడిలకు జగన్ హామీ ఇచ్చి మోసం చేశారు

### టిడిపి నేత గంటా నరహరి ధ్వజం : ఆందోళనకు సంఘీభావం



రాజంపేట అర్బన్, డిసెంబరు 16 ప్రభాతవార్త

ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో అధికారంలోకి వస్తే అంగన్వాడీల డిమాండ్లన్ని తీర్చుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక మోసం చేశారని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ నేత గంటా నరహరి ధ్వజమెత్తారు. శనివారం రాజంపేటలో న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక ఆందోళన చేస్తున్న అంగనా వ్డీల ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. జనసేన, సిపిఐ, సిపిఎం నేతలతో కలిసి ధర్నా కార్యక్రమంలో కూర్చుకున్నారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ ప్రతిరోజు విధి నిర్వహణను నిర్వర్తిస్తూ చిన్నారుల యోగ క్షేమాలను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ ఇతర పనులు కూడా చేసే అంగన్వాడీలు కనీస వేతనం, సంక్షేమ ఫలాలు డిమాండ్ చేస్తుంటే జగన్ సర్కార్ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అంతేగాకుండా ఆందోళన చేస్తున్న వారికి బెదిరింపులు, అక్రమ కేసులు ఆపాదించి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, వచ్చిన వెంటనే పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అంగన్వాడీల న్యాయ సమ్మతమైన డిమాండ్లన్ని పరిష క్రిస్తారని అంగన్వాడీలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నేతలు పి.మహేష్, చిట్వేలి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఆందోళన చేస్తున్న అంగన్వాడీలకు శ్రీనివాసరాజు మధ్యాహ్న భోజనం

డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తున్న అంగన్వాడీలకు శనివారం మధ్యాహ్నం జనసేనపార్టీ నియోజకవర్గ నేత యల్లటూరు శ్రీనివాసరాజు భోజనాలను ఏర్పాటు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అంగన్వాడీలకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ కుప్పాల జో య్తి, స్థానిక నేతలు పివిఆర్ కుమార్, మంచుకంటి రవి, రాజేష్‌వర్మ, నవీన్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల వేలంలో రూ.10.50లక్షలు ఆదాయం



మదనపల్లెక్రైం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

వివిద కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలంపాలు నిర్వహించారు. ఈవేలంలో రూ.10.50లక్షలు ఆదాయం వచ్చినట్లు ఎన్‌పోర్స్‌మెంటుసూపరింటెండ్‌ంట్ శ్రీనివాసరావు, రాధాక్రిష్ణలు తెలిపారు. అక్రమ మద్యం రవాణా స్వాధీనం చేసుకొన్న 36వాహనఆల వేలం వేయగా 30వాహనాలు వేలంలో రూ.10.50లక్షలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ వేలం పాటలను ఎస్‌పి బివిరాజ్‌కమల్ ఆదేశాల ప్రకారం నిర్వహించినట్లు పేర్కొన్నారు. మొత్తం 50 నాటుసార కేసుల్లో రూ.2.40లక్షలు, 1617 లీటర్ల నాటుసారా, 84 కర్నాటక మద్యం కేసుల్లో రూ.6.50లక్షలు, విలువైన 1920లీటర్ల మద్యాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు.

# మహా విష్ణు సన్నిధిలో రమేష్‌కుమార్‌రెడ్డి

రామాపురం, డిసెంబరు 16, ప్రభాతవార్త:

మండలంలోని కుమ్మరపల్లి పంచాయతీ కంబారాయనగుట్టపైన వెలసిన శ్రీ మహావిష్ణు ఆలయంలో వెలసిన దేవతామూర్తులందరికీ శనివారం రాయచోటి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో భక్తి భావం ఉండాలన్నారు. మహా విష్ణు ఆలయంలో వెలసిన మహా విష్ణు సమేత శ్రీదేవి భూదేవికి దేవతామూర్తులైన మహేశ్వరునికి ఆంజనేయస్వామికి అక్కదేవతలకు గోమాతకు విడివిడిగా ప్రత్యేకంగా పూజలు చేశారు. ఆలయంలో ఉన్న పూజారి అర్చకులు ముక్కోటి బసిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు ఈశ్వర్‌రెడ్డి, ఆంజనేయరెడ్డి, రాంబసిరెడ్డి, రాజా సహదేవరెడ్డి, బసిరెడ్డి, లక్ష్మిరెడ్డి, సురేంద్ర, వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాదుడురెడ్డిగా మారిన జగన్‌రెడ్డి

### – తులసిరెడ్డి

వేంపల్లె, డిసెంబర్ 16, ప్రభాతవార్త ః

రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం వాతల ప్రభుత్వంగా తయారైందని, జగన్‌రెడ్డి తన పేరును బాదుడురెడ్డిగా, దంచుడురెడ్డిగా మార్చుకుంటే బాగుంటుందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వస్తే పన్నులు, ఛార్జిలు, ధరలు పెంచనే పెంచమని.. ఇంకా తగ్గిస్తామని చెప్పి అధికారం చేపట్టిన తరువాత మాట మార్చి అన్నిధరలు పెంచారన్నారు. 8సార్లు కరెంటు ఛార్జిలు పెంచిన ఘనత వైకాపా ప్రభుత్వానిదే అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైకాపాకు ప్రజలు వాతలు పెట్టి ఓడించడమే పరిష్కారమని తులసిరెడ్డి అన్నారు.

# అమర్‌నాథ్‌రెడ్డికి పంజం సంఘీభావం

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 16 ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లా జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి 21వ తిరుమల మహాపాదయాత్ర సందర్భంగా రైల్వేకోడూరు వైసిపి నాయకులు అన్నమయ్యజిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కోడూరు మండలం సరిహద్దు నుండి అమర్‌నాథ్‌రెడ్డితో పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరాజంపేట సరిహద్దులో ఉన్న ఎస్‌టి మినీ గురుకులం పాఠశాలలోని విద్యార్థినులు అమర్‌నాథ్‌రెడ్డి పాదయాత్రకు భారీఎత్తున పూలమాలలతో స్వాగతం పలికారు. అనంతరం వైఎస్ఆర్ ఉద్యాన కళాశాలలో ఆయన అమర్‌నాథ్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చెవ్వు శ్రీనివాసులరెడ్డి, మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర, జడ్‌పిటిసి మల్లి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.